వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 139 విశాఖపట్నం, 11 మార్చి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో అపార అవకాశాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్-ఫెసిలిటేషన్ ఆఫీస్, ఏయూ ఐపిఆర్ చెయిర్, ఏపి చాంబర్స్, టీం ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సంయుక్తంగా నిర్వహించిన 'ఫుడ్ ప్రోసెసింగ్ ఇండస్ట్రీస్'పై జాతీయ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఫుడ్ ప్రొడక్షన్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. డిఎఫ్ఆర్ఎల్, ఏపి ఫుడ్ సొసైటీతో సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. నేడు నూతన ఆలోచలతో వచ్చే యువతకు ఆర్థిక సహకారం అందించడానికి అనేక మంది పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారు. ఆహార ఉత్పత్తి రంగానికి డిమాండ్ పెరుగుతూ వస్తోందన్నారు.

ఏయూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆహార కొరత లేకుండా వృధా నియంత్రిస్తూ, వ్యవసాయ రంగానికి లాభదాయకంగా ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నారు.ఏపి చాంబర్స్ అద్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో పనిచేసేవారికి వైవిధ్యమైన అవకాశాలు ఉన్నాయన్నారు. నేడు మార్కెటింగ్ సదుపాయాలు, వనరులు

(మిగతా 2లో)

## పోలింగ్ విధులు బాధ్యతా యుతంగా నిర్వహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 13వ తేదిన జరగబోవు పట్టభద్రుల ఎంఎల్ సి ఎన్నికలకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలక్టర్ డా.ఏ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సిహెచ్.శ్రీకాంత్ మరియు జిల్లా జాయింట్ కలక్టరు కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోనల్ అధికారులు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వారి వారి జోన్ లలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు, పోలింగ్ సిబ్బంది టీమ్ లు సకాలంలో పోలింగ్ బూత్ కు చేరేలా పిఒలు,ఎపిఒలు,ఒపిఒలు మరియు మైక్రో అబ్జర్వర్లు ను సమన్వయపర్చాలన్నారు. అదేవిధంగా రిటర్నింగ్ అధికారికి పోలింగ్ పర్సంటేజ్ ను టైమ్ టు టైమ్ తెలియజేయాలన్నారు. ఉదయం 8 గంటలు నుండి 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందని, 4-00 గంటలలోపు పోలింగ్ బూత్ నకు వచ్చిన ఓటర్లకు సమయంతో సంబంధం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. పోటీలో వున్న అభ్యర్థి గాని లేదా అతని తరపు ఏజెంట్ గాని ఒక్కరు మాత్రమే పోలింగ్ బూత్ లో పోలింగ్ సరళిని గమనించి వెళ్లుటకు అవకాశం వుందన్నారు. పోలీసు అధికారులు పోలింగ్ జరుగు సమయంలో పోలింగ్ బూత్ ల లోపలికి వెళ్లరాదని, అవసరమైతే పోలింగ్ అధికారి సూచనల మేరకు మాత్రమే పోలీస్ అధికారులు పోలింగ్ బూత్ లో స్పందించాలన్నారు.

పోలీస్ కమీషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంఎల్ సి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యల పై పోలీసు అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ తదితర టీమ్ లను ఏర్పాటుచేసి వారియొక్క విధులను గురించి వివరించడం జరిగిందన్నారు. ఏజెంట్లు, ఓటర్లు ఓటింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు తీసుకొని రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ మెటీరియల్ ను పోలింగ్ బూత్ లకు తీసుకొని వెళ్లిన దగ్గర నుండి పోలింగ్ అనంతరం తిరిగి స్ట్రాంగ్‌రూమ్ కు తీసుకుని వచ్చేవరకు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల జోనల్ అధికార్లు, పోలింగ్ అధికార్లు, ఎపిఒలు, ఒపిఒలు, రూట్ అధికార్లు పాల్గొన్నారు. అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిసిపి సునీల్ సుమిత్ గర్గ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

తదుపరి జిల్లా కలక్టరు మరియు రిటర్నింగ్ అధికారి డా.ఏ.మల్లిఖార్జున, జోనల్ అధికార్లు, ఎన్నికల అధికార్లతో సమీక్ష నిర్వహించి పోలింగ్ అనంతరం నిబంధనల ప్రకారం రిపోర్ట్ చేయవలసిన పత్రాలు గురించి చర్చించారు. అదేవిధంగా పోలింగ్ సమయంలో, పోలింగ్ అనంతరం తలెత్తే సమస్యలపై చర్చించి పలు సూచనలు చేశారు.

## కర్నాటక అభివృద్ధి లో బెంగళూరు మైసూరు ఎక్స్ ప్రెస్ వే తోడ్పాటును అందిస్తుంది

బెంగళూరు మైసూరు ఎక్స్ ప్రెస్ వే కర్నాటక యొక్క అభివృద్ధి లో తోడ్పాటు ను అందిస్తుంది అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

రహదారి రవాణా మరియు రాజమార్గాల శాఖ కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్ కరీ యొక్క అనేక ట్వీటు లకు శ్రీ నరేంద్ర మోదీ ప్రతిస్పందించారు. మంత్రి తన ట్వీట్ లలో బెంగళూరు మైసూరు ఎక్స్ ప్రెస్ వే ప్రాజెక్టు యొక్క ఉద్దేశం ఏమిటి అంటే అది శ్రీరంగపట్న, కూర్గ్, ఊటీ మరియు కేరళ వంటి ప్రాంతాల కు చేరుకోవడాన్ని మెరుగు పరుస్తూ ఆయా ప్రాంతాల పర్యటన సామర్థ్యాన్ని పెంపొందింపచేయాలి అనేదే అని తెలియ జేశారు.

పైన ప్రస్తావించిన ప్రాజెక్టు లో ఎన్‌హెచ్-275 లో ఒక భాగం కలసి ఉంది. ఈ ప్రాజెక్టు లో నాలుగు రైలు ఓవర్ బ్రిడ్జి లు, తొమ్మిది ప్రముఖమైనటువంటి వంతెన లు, నలభై చిన్నపాటి వంతెనల తో పాటు మొత్తం 89 అండర్ పాస్ లు మరియు ఓవర్ పాస్ ల అభివృద్ధి కూడా భాగం గా ఉంటుంది అని కూడా కేంద్ర మంత్రి వెల్లడించారు.

**ప్రధాన మంత్రి ఒక ట్వీట్ లో -**

"కర్నాటక యొక్క వృద్ధి ప్రస్థానాని కి తోడ్పాటు ను అందించేటటువంటి ఒక ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్టు" అని పేర్కొన్నారు.

## జి-20 ప్రతినిధులను అబ్బుర పరిచేలా నగరాన్ని సుందరీకరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ దేశాలుకు సైతం దిక్సూచిగా సూచిస్తున్న విశాఖ నగరాన్ని, జి-20 సదస్సుకు విచ్చేయుచున్న ప్రతినిధులను అబ్బుర పరిచేలా విశాఖ నగరాన్ని సుందరీకరించి, నగర అభివృద్ధికి జివిఎంసి చేపట్టిన ప్రాజెక్టులను విపులంగా వివరించాలని సిడిఎంఎ ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని జివిఎంసి కమిషనర్ ఛాంబర్లో కమిషనర్, ఇతర అధికారులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ నగర అభివృద్ధి దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఇప్పటికే చాలా ప్రాజెక్టులు జివిఎంసి అందుబాటులోనికి తీసుకొచ్చిందని అన్నారు. అందులో 24x7 త్రాగు నీరు, విద్యుత్ ఆదా చేస్తూ సోలార్ లైటింగ్, ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, వేస్ట్ మేనేజ్మెంట్, తదితర ప్రాజెక్టుల వివరాలను జి-20 సదస్సు ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. నగరానికి విచ్చేయుచున్న ప్రతినిధులకు రవాణా, వసతి సౌకర్యాలలో లోటు పాటులు లేకుండా అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. ఆర్కే బీచ్ నుండి ర్యాడిసన్ బ్లూ హెూటల్ వరకు ఏర్పాటు చేస్తున్న సీ "వ్యూ" పాయింటుల వద్ద ప్లాంటేషన్, సుందరీకరణ,

(మిగతా 2లో)

## సంతోషంగా ఉంది.. ఆ రంగాల పనితీరు ప్రశంసనీయం: సీఎం



**అమరావతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఎస్ఎల్‌బీసీ 222వ సమావేశంలో గత ఏడాది ఎంతమేర రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకున్నది ఎస్ఎల్‌బీసీ వెల్లడించింది. ప్రాథమిక రంగానికి ఇవ్వాల్సిన రుణాలన్నీ దాదాపుగా ఇచ్చామనీ, మిగిలిన రంగాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల కన్నా ఎక్కువ రుణాలు ఇచ్చామని పేర్కొంది.

ప్రాథమిక రంగానికి 2022-23 రుణ ప్రణాళిక లక్ష్యం రూ. 2,35,680 కోట్లు. ఇచ్చిన రుణాలు రూ. 2,34,442 కోట్లు. 99.47శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని, వ్యవసాయరంగానికి రుణాల లక్ష్యం రూ. 1,64,740 కోట్లు కాగా 1,72,225 కోట్లు ఇచ్చామని వెల్లడి. 104.54 శాతం చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. ఎంఎస్ఎంఈ రంగా నికి రుణాల లక్ష్యం రూ. 50,100 కోట్లు కాగా, రూ. 53,149 కోట్లు ఇచ్చామని వెల్లడి. 106.09 శాతం మేర రుణాలు ఇచ్చామని, ప్రాథమికేతర రంగానికి రూ.83,800 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా, రూ. 1,63,903 కోట్లు ఇచ్చామని వెల్లడి. దాదాపుగా రెట్టింపు స్థాయిలో 195.59శాతం మేర రుణాలు ఇచ్చామని వెల్లడించింది.

222వ ఎస్ఎల్‌బీసీ సమావేశం సందర్భంగా, రాష్ట్రంలో బ్యాంకింగ్ వ్యవస్థ విజయాలు సాధించినందుకు సంతోషిస్తున్నాను. నా అభినందనలు కూడా తెలియజేస్తున్నాను. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి 9 నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలకు మించి సాధించింది. ఇది 124.69%గా ఉందని చెప్పడానికి సంతోషకరంగా ఉంది. కొన్ని రంగాలకు సంబంధించి పనితీరు చాలా ప్రశంసనీయం.

అయితే కొన్ని రంగాలకు సంబంధించి గమనించిన అంశాలను బ్యాంకింగ్ రంగం దృష్టికి తీసుకువస్తున్నాను. విద్య, మరియు గృహ నిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాల స్థాయి కన్నా రుణాలు తక్కువగా ఉన్నాయి. విద్యా రంగానికి కేవలం 42.91శాతం, గృహనిర్మాణ రంగానికి 33.58 శాతం మాత్రమే రుణాలు ఇచ్చాయి. సామాజిక-ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమని ఈ సందర్భంగా స్పష్టం చేయదలుచుకున్నాను. బ్యాంకింగ్ రంగం ఈ రెండు రంగాల

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 26-03-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## 20వ అంతస్తు నుంచి కింద పడి ఓయో వ్యవస్థాపకుడి తండ్రి మృతి

**గురుగావ్:** ఓయో రూమ్స్ వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ ఇంట్లో విషాదం అలముకుంది. రితేష్ అగర్వాల్ తండ్రి రమేష్ అగర్వాల్ శుక్రవారంనాడు తన నివాసంలోని 20వ అంతస్తు నుంచి కిందపడి కన్నుమూశారు. ఈ వారం మొదట్లో 29 ఏళ్ల రితీష్‌కు ఫార్మేషన్ వెంచర్స్ డైరెక్టర్ గీతాన్ష సూద్‌తో వివాహం జరుగగా, కొద్దిరోజులకే ఆ ఇంట్లో విషాద ఘటన చోటుచేసుకోవడంతో కుటుంబసభ్యుల్లో తీవ్ర ఆవేదన నెలకొంది.

తన తండ్రి మరణం కుటుంబానికి తీరని లోటని రితీష్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు."నాకు, నా కుటుంబానికి ఆశాజ్యోతి, బలం నాన్నగారే. ఆయన ఈరోజు కన్నుమూయడం మమ్మల్ని తీవ్ర దుఃఖంలో ముంచెత్తింది. నాన్నగారు పూర్తి జీవితం గడిపారు. ప్రతిరోజు నాతో పాటు ఎందరెందరికో స్ఫూర్తిగా నిలిచారు. ఆయన లేని లోటు మా కుటుంబానికి ఎప్పటికీ తీరదు. ఒడిదుడుకుల్లోనూ నాన్నగారు ఎంతో నిబ్బరంగా ఉండటం మేము చూశాం. ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్తాం. ప్రస్తుత విషాద సమయంలో ప్రతి ఒక్కరూ తమ ప్రైవసీని గౌరవించాలని కోరుకుంటున్నాం" అని ఆ ప్రకటనలో రితేష్ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు.

కాగా, శుక్రవారం మధ్యాహ్నం రమేష్ అగర్వాల్ 20వ అంతస్తు బాల్కనీ నుంచి కిందపడి మరణించినట్టు తమకు సమాచారం అందిందని గురుగావ్ ఈస్ట్ డీసీపీ తెలిపారు. ఆ సమయంలో ఆయన భార్య, కుమారుడు రితేష్ అగ్వారాల్, కోడలు గీతాన్ష్ సూద్ ఇంట్లోనే ఉన్నారని తెలిపారు. సూసైడ్ నోట్ ఏదీ కనిపించలేదని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపామని చెప్పారు. మరణానికి దారితీసిన పరిస్థితులపై రమేష్ కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు లేదని తెలిపారు

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వైసిపి అడ్డదారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకతతో వస్తున్న సర్వేలు వివేకానంద రెడ్డి హత్య కేసు పై సిబిఐ విచారణ లో అసలు దోషులు బయటికి వస్తున్న తరుణం వీటన్నిటినీ దారి మళ్లించడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం అవస్థలుయ పడుతుందని అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల్లో గెలవడానికి అనేక రకాలైన మార్గాలు ఎన్నుకొని ఎన్నికల వ్యవస్థను అధికారులను గుప్పిట్లో పెట్టుకొని పంచాయతీ ఎన్నికలు ఎంపీటీసీ ఎన్నికలు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిపక్షాలను నామినేషన్లు వేయనీయకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఎన్నికల ముగిసే వరకు అధికార యంత్రాంగాన్ని పోలీసుల్ని వినియోగించుకొని ఒంటెద్దు పోకడతో ఎన్నికల్లో గెలిచి ప్రజల మద్దతు మాకు ఉందని చెప్పుకోవడానికి సిగ్గుపడటం లేదని వెంకటరావుఅన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిపాలన సైనిక పాలన తలపిస్తుందని పాకిస్తాన్, మయన్మార్ ఆదర్శంగా తీసుకొని జగన్ రెడ్డి పాలనలో గృహనిర్బంధాలను రాజకీయ పార్టీల ర్యాలీలు సమావేశాలు బహిరంగ సభలు జరగకుండా అడ్డుకోవడం నిత్యం ప్రజలను వేధించే విధంగా చూస్తున్నారని పట్టభద్రులు ఎన్నికల్లో కూడా ఓటర్ల నమోదు నుండి నామినేషన్ వరకు అధికార యంత్రాంగాన్ని పూర్తిగా వాడుకొని అర్హులు కాని వారిని కూడా ఓటర్లుగా నమోదు చేయించి లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల కమిషన్ కు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ దొంగ ఓట్లు తొలగించలేదని మరో రెండు రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయన్నారు, ఇక ఉద్యోగ ఉపాధ్యాయుల డిమాండ్లు నాలుగు సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న ప్రకటించన ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఉద్యోగస్తులకు 3000 కోట్లు మార్చి నెలాఖరుకు ఇస్తామని ప్రకటించడం మరోసారి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశలు కల్పించి లబ్ధి పొందాలని ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని 11 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఆశల పల్లకి ఎక్కించి వారిని కూడా నెట్టేట్టు ముంచారని ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

### పంచాంగం

శనివారం 11 -03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర ఋతువు
ఫాల్గుణ మాసం

తిథి : బ. చవితి రా. 08.19
నక్షత్రం : స్వాతి తె. 06.15
వర్జ్యం : ఉ. 11.43 ల 01.23




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## 10 పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విజయనగరం:** ఏప్రిల్ లో జరగనున్న 10 వ తరగతి పరీక్షలలో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో. విద్యార్థుల మార్కులను బట్టి సబ్జెక్ట్ వారీగా విశ్లేసించుకొని ఫలితాలు మెరుగ్గా వచ్చేలా చూడాలని తెలిపారు.

శుక్రవారం టీమ్ కాన్ఫరెన్స్ ద్వారా మోడల్ స్కూల్స్, కెజిబివి, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ తో మాట్లాడారు. ప్రీఫైనల్ పరీక్ష ల్లో సబ్జెక్ట్ వారీగా ఫెయిల్ అయిన వారు ఏ కారణంగా ఫెయిల్ అయ్యారని వివరణ అడిగారు. ఏ ఏ సబ్జెక్టుల్లో వెనకబడి ఉన్నారో వారి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అదనపు ప్రిపేరేషన్ తరగతులను నిర్వహించాలని అదేశించారు. ప్రాక్టీస్ సెషన్ పేరుతో పిల్లల పై అధిక వత్తిడి పెట్టవద్దని, వారి సమర్థతను బట్టి దగ్గరే వుండి వారిని చైతన్య పరచి, వారితో చదివించాలని స్పష్టం చేసారు. ఉన్నత చదువులు చదివే స్థోమత, సమర్థత లేని వారికి పాలిటెక్నిక్ కు అప్లై చేయించాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ పై కూడా వారికి అవగాహన కలిగించాలన్నారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అవసరమగు కాస్ట్ సర్టిఫికెట్ల కోసం సచివాలయంలో ఇపుడే దరఖాస్తు చేయాలని, తదుపరి అడ్మిషన్స్ కు ఇబ్బంది లేకుండా ఉండేలా చూడాలని అన్నారు.

## సుధాకర్ విజయంతోనే అభివృద్ధి సాధ్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అధికార వైకాపా అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు అన్నారు. అనకాపల్లి జిల్లా న్యాయస్థానాల సముదాయ ప్రాంతంలో శుక్రవారం వైకాపా పట్టభద్రుల శాసనమండలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ గారి ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. సీతంరాజు సుధాకర్ విజయం తథ్యం అన్నారు. ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులంతా రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు తెలియజేసిన న్యాయస్థానాల భవన నిర్మాణం తదితర సమస్యలను గౌరవ మంత్రి గుడివాడ అమర్నాథ్ గారి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఎన్నికల కోడ్ గడువు పూర్తయిన వెంటనే గౌరవ మంత్రివర్యులతో బార్ అసోసియేషన్, న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం యువ న్యాయవాధులను ప్రోత్సహించడానికి లా నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని వివరించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ జి రామ్మూర్తి మాట్లాడుతూ సౌమ్యుడు, మృదు స్వభావి, కార్యదీక్షా పరుడైన సుధాకర్ గెలిపించడానికి న్యాయవాదులంతా సహకరించాలని కోరారు. కరోనా సమయంలో న్యాయవాదులకు రుణాల మంజూరు చేయించడం, హెల్త్ కార్డులు మంజూరు చేయించడం లా నేస్తం తదితర కార్యక్రమాలను అమలు చేసినందుకుగాను గౌరవ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ గారి తరఫున పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజుని సత్కరించారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జి-20 సదస్సు ప్రతినిధులకు జివిఎంసి ప్రాజెక్టు లను వివరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో జరుగబోతున్న జి-20 సదస్సు కు విచ్చేసిన ప్రతినిధులకు విశాఖ నగరాభివృద్ధిని, చేపట్టిన ప్రాజెక్టులను, ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను విపులంగా తెలియజేయాలని, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జి-20 సదస్సు ప్రతినిధులు తిరిగే ప్రదేశాలను పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో కమిషనర్ మర్రిపాలెం ఉడా లే-అవుట్ లోగల ఒక వేదికను గుర్తించి, ఆ వేదికనందు రాబోవు ప్రతినిధులకు కూలంకుశంగా జివిఎంసి చేపట్టిన ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు వివరాలను, అభివృద్ధి పనులను, 24X7 త్రాగునీటి సరఫరా వివరాలను అతిధులకు తెలియజేయమన్నారు. ఆ వేదిక పరిసర ప్రాంతాలలో పారిశుధ్య, విద్యుత్, సుందరీకరణ, మొక్కలు ట్రిమ్మింగ్, గ్రీన్ బెల్టు ఏరియాలో పూర్తిగా పరిశుభ్రత తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎన్ రవి, జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ, కార్య నిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు, ఎసిపి రమణ మూర్తి, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### ఫుడ్ ప్రోససింగ్ రంగంలో అపార అవకాశాలు

పెరిగాయన్నారు. యూబిఐ అధికారి సింహాచలం మాట్లాడుతూ యువత పారిశ్రామికవేత్తలుగా మారాలన్నారు. ఉపాధికోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు.నెట్‌వర్కింగ్ నిపుణుడు మిథున్ మాట్లాడుతూ వ్యాపార విస్తరణ, నిర్వహణలో నెట్‌వర్కింగ్ ఎంతో కీలకమన్నారు.శ్రావణ్‌షిప్పింగ్ అధినేత జి.సాంబశివ రావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రప్రాంతలో సహజ వనరులు అధికంగా ఉంటాయన్నారు. ఎగుమతులు చేసుకునే స్థాయికి యువతరం ఎదగాలన్నారు. టీం ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ ఎం.డి డి.మధుసూధన రావు మాట్లాడుతూ ఎదగాలనే ఆకాంక్ష నూతన సంస్థల ఏర్పాటుకు నాందిగా నిలుస్తుందన్నారు. విలువను జోడించడం, మార్కెటింగ్ చేయడం వ్యాపార అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయన్నారు. వేస్టేజీని నియంత్రించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ జి.వి.ఆర్ నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### జి-20 ప్రతినిధులను అబ్బుర పరిచేలా నగరాన్ని సుందరీకరించండి

పారిశుధ్యం, విద్యుత్ అలంకరణ, పార్కింగ్, వెండింగ్ జోన్ తదితర అన్ని సదుపాయాలతో ప్రణాళిక ప్రకారం కూడిన సూచిక ప్రదేశాలను సుందరీకరించాలని ప్రధాన ఇంజనీరును సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సదస్సు అనంతరం ప్రతినిధులు పలు ప్రదేశాలను సందర్శించినప్పుడు ఆయా రోడ్డులలో, ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ప్రదేశాలలో నాణ్యమైన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జి-20 సదస్సు సన్నాహక పనుల వివరాలను అధికారులు సిడిఎంఎ వారికి వివరించగా, ఈ నెల 22వ తేదీ నాటికి అన్ని పనులు పూర్తిచేయాలని సిడిఎంఎ ప్రవీణ్ కుమార్ వారిని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, గ్రీన్ కార్పోరేషన్ ఎం.డి. రాజశేఖర్ రెడ్డి, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### సంతోషంగా ఉంది.. ఆ రంగాల పనితీరు ప్రశంసనీయం: సీఎం

పట్ల మరింత సానుకూల దృక్పథంతో, అనుకూల కార్యాచరణతో ముందడుగు వేయాలని కోరుతున్నాను.

30.75 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశాం. ప్రభుత్వమే ఈ ఇళ్ల స్థలాలు సేకరించి, లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేసింది. ఈ ఏప్రిల్ నెలలో మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించబోతున్నాం. వీటితో కలిపి దాదాపు 25 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుంది. సిమెంటు, స్టీలు సబ్సిడీ ధరలకు అందిస్తోంది. వీటికి అదనంగా ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు రూ.35వేలు రుణం 3 శాతం వడ్డీతో అందించాలని బ్యాంకులతో చర్చించాం. ప్రభుత్వం ఈ రుణాలకు సంబంధించిన వడ్డీ చెల్లిస్తుంది.

ఈ ఇళ్ల లబ్ధిదారులందరూ మహిళలే. వారి పేరు మీద ఇళ్లపట్టాలు ఇచ్చాం. ఇందులో భాగంగా ఇంకా రుణాలు రాని వారికి కూడా ఈ రూ.35 వేల రుణం మంజూరు చేయాలని కోరుతున్నాం. ఇళ్ల నిర్మాణం ఊపందుకుంటే... స్టీల్, సిమెంటు వినియోగం వల్ల గ్రామీణ ఆర్థిక రంగం అభివృద్ధికి గణనీయమైన ఊతమిస్తుంది. మొత్తం 30.75 లక్షల ఇళ్ల నిర్మాణం జరగబోతుంది. ఇలా కడుతున్న ఒక్కో ఇంటి మార్కెట్ విలువ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉండబోతుంది. ఈ నేపథ్యంలో గృహనిర్మాణ రంగంలో బ్యాంకులు మరింత ఊతమివ్వాల్సిన అవసరం ఉంది.

ఇక వ్యవసాయ రంగం విషయానికొస్తే స్వల్పకాలిక పంట రుణాల విషయంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చూస్తే కేవలం 83.36శాతం మాత్రమే చేరుకున్నాం. దీనికి సంబంధించిన కారణాలపై దృష్టి పెట్టి ఎస్ఎల్బీసీ సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కౌలు రైతులకు రుణాలకు సంబంధించి డిసెంబర్ 2022 వరకు కేవలం 49.37% మాత్రమే వార్షిక లక్ష్యాన్ని సాధించాం. 1,63,811 మంది కౌలు రైతు ఖాతాలకు మాత్రమే క్రెడిట్‌ను పొడిగించారు. కౌలు రైతుల రుణాల లక్ష్యం రూ. 4,000 కోట్లు కాగా, మొదటి 9 నెలల్లో కేవలం రూ.1,126 కోట్లు మాత్రమే మంజూరు చేశారు.

కౌలు రైతులకు బ్యాంకులు మరింత బాసటగా నిలవాలి. రాష్ట్రంలో సాగు చేసే ప్రతి ఎకరా భూమి కూడా క్రాపింగ్ చేస్తున్నాం. సాగు చేసే రైతు పేరు, వేసే విస్తీర్ణం, సాగు చేసిన పంట.. ఈ వివరాలన్నీకూడా డిజిటలైజేషన్ చేస్తున్నాం. విత్తనం నుంచి పంట విక్రయం దాకా తోడుగా నిలిచే ఆర్బీకే వ్యవస్థ రాష్ట్రంలో సమర్థవంతంగా పనిచేస్తోంది. ఈ ఆర్బీకేల ద్వారానే ఇ-క్రాపింగ్ సమర్థవంతంగా చేస్తున్నాం.

ప్రభుత్వం చురుకైన విధానాల కారణంగా, 2021-22 ఆర్థిక సంవత్సరంలో సంవత్సరానికి సంబంధించి రాష్టం11.43% జీఎస్‌డీపీ వృద్ధి రేటును సాధించిందని మీ దృష్టికి తీసుకురావడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. దేశంలోనే అన్నిరాష్ట్రాల్లో కెల్లా అత్యధిక వృద్ధిరేటును సాధించాం.

రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం, దృఢమైన మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన మానవశక్తి, స్వాభావిక సహజ ప్రయోజనాల కారణంగా, మార్చి 3 మరియు 4 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. ఈ సదస్సు వేదికగా రాష్ట్రంలో పెట్టుబడులకు తమ కృతనిశ్చయాన్ని వ్యక్తంచేశారు.

సదస్సు సందర్భంగా 352 ఎంవోయూలు కుదిరాయి. రూ. 13,05,663 కోట్లు పెట్టుబడులు, 6,03,223 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ పెట్టుబడులు పెట్టేందుకు రుణాలు లభ్యత అనేది చాలా ముఖ్యమైనది. అలాగే అనుబంధ యూనిట్లకు అవసరమైన మద్దతును కూడా బ్యాంకింగ్ రంగం అందిస్తుందని ఆశిస్తున్నాను.

దీనికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు వస్తున్న పరిశ్రమలు తదితర అంశాలకు సంబంధించి సమాచారాన్ని బ్యాంకులకు అందిస్తారు. ఈ సమాచారం ఆధారంగా వారికి క్రెడిట్ సౌకర్యాన్ని కల్పించేందుకు బ్యాంకులు ముందుకురావాలి. ఎస్ఎల్బీసీ సమావేశాల్లో చర్చించుకున్న అంశాలన్నీ కూడా లాజికల్ ఎండ్‌కు రావాలి.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, గ్రామవార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ.ఎండి. ఇంతియాజ్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి సృజన, ఇతర ఉన్నతాధికారులు, ఎస్ఎల్‌బీసీ ప్రెసిడెంట్, యూనియన్ బ్యాంకు ఎండీ అండ్ సీఈఓ ఏ.మణిమేకలై, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్ కుమార్, నాబార్డు సీజీఎం ఎం ఆర్ గోపాల్, ఆర్‌బీఐ డీజీఎం ఏపీ, వికాస్ జైస్వాల్, పలువురు బ్యాంకర్లు హాజరయ్యారు.

## "మహిళల కు ఆర్థికం గా సాధికారిత ను కల్పించడం" అనే అంశం పై బడ్జెటు అనంతరం జరిగిన వెబినార్ ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

**విజయవాడ, (పీఐబీ):** "మహిళల కు ఆర్థికం గా సాధికారిత ను కల్పించడం" అనే విషయం పై జరిగిన బడ్జెటు అనంతర కాల వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావంతమైనటువంటి రీతి లో అమలు పరచడం కోసం ఆలోచనల ను మరియు సూచనల ను ఆహ్వానిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బడ్జెటు అనంతర కాల వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ పదకొండో వెబినార్.

యావత్తు ఈ సంవత్సరపు బడ్జెటు ను 2047 వ సంవత్సరాని కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యాన్ని సాధించే దిశ లో ఒక శుభారంభం గా దేశం చూస్తున్నది అంటూ ప్రధాన మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు. "భావి అమృత్ కాల్ దృష్టి కోణం లో నుండి ఈ బడ్జెటు ను పరిశీలించడం మరియు బేరీజు వేయడం జరుగుతోంది, దేశ పౌరులు వారి ని వారు ఈ లక్ష్యాల తో ముడిపడి రాబోయే 25 సంవత్సరాల వైపు చూస్తున్నారు ఇది దేశానికి ఒక శుభ సంకేతం గా ఉంది." అని ఆయన అన్నారు.

గడచిన తొమ్మిది సంవత్సరాల లో మహిళ ల నాయకత్వం లో అభివృద్ధి తాలూకు దృష్టి కోణం తో దేశం ముందుకు కదిలింది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. భారతదేశం ఈ ప్రయాసల ను ప్రపంచ రంగస్థలం వరకు తీసుకొని పోతున్నది, ఎందుకంటే భారతదేశం జి-20 సమావేశాని కి అధ్యక్షతను వహిస్తూ ప్రపంచం లో తన స్థితి ని ప్రముఖంగా చాటిచెబుతున్నది అని ఆయన వివరించారు. ఈ సంవత్సరం తీసుకు వచ్చిన బడ్జెటు మహిళ ల నేతృత్వం లో అభివృద్ధి యొక్క ప్రయాసల కు కొత్త గతి ని ఇస్తుంది అని ఆయన అన్నారు.

దృఢనిశ్చయం, ఇచ్ఛాశక్తి, కల్పన శక్తి, లక్ష్యాల ను అందుకోవడం కోసం పాటుపడేటటువంటి సామర్థ్యం మరియు కఠోర పరిశ్రమ అనేవి నారీ శక్తి యొక్క సూచిక లు అని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, వీటిని 'మాతృ శక్తి' యొక్క ప్రతిబింబం గా అభివర్ణించారు. ఈ గుణాలు ఈ శతాబ్దం లో భారతదేశం యొక్క వేగాన్ని మరియు విస్తృతి ని పెంపు చేయడం లో ఒక ప్రముఖమైనటువంటి పాత్ర ను పోషిస్తున్నాయి అని ఆయన అన్నారు.

ప్రస్తుతం మహిళ ల సాధికారిత తాలూకు ప్రయాసల ఫలితాలు స్పష్టం గా కనపడుతున్నాయని, మరి మనం దేశ సామాజిక జీవనం లో ఒక క్రాంతికారి పరివర్తన ను అనుభవం లోకి తెచ్చుకొంటున్నామని ప్రధాన మంత్రి అన్నారు. పురుషుల తో పోల్చినప్పుడు మహిళ ల సంఖ్య పెరుగుతోందిబీ మరి ఉన్నత పాఠశాల స్థాయి తరువాతి విద్యాభ్యాసం లో బాలిక ల సంఖ్య సైతం గడచిన తొమ్మిది పదేళ్ల లో మూడింతలు అయిపోయింది అని ఆయన అన్నారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగ్ మరియు గణితశాస్త్రం సబ్జెక్టుల లో చేరుతున్న బాలికల సంఖ్య ప్రస్తుతం 43 శాతం గా ఉంది. ఇది అమెరికా, యుకె మరియు జర్మనీ వంటి దేశాల లో కంటె ఎక్కువ. వైద్యచికిత్స, క్రీడలు, వాణిజ్యం లేదా రాజకీయాల వంటి రంగాల లో మహిళ ల భాగస్వామ్యం పెంపు ఒక్కటే కాకుండా వారు ముందడుగు వేసి నాయకత్వాన్ని కూడా వహిస్తున్నారు అని ఆయన అన్నారు.

ముద్ర రుణాల లబ్ధిదారుల లో 70 శాతం లాభార్థులు గా మహిళలే ఉన్నారన్న సంగతి ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఇదే విధం గా, మహిళ లు 'స్వనిధి' లో భాగం గా ఎటువంటి పూచీకత్తు లేకుండా మంజూరయ్యే రుణ పథకాల, పశుపోషణ, మత్స్య పోషణ, గ్రామీణ పరిశ్రమలు, ఎఫ్ పిఐ స్ మరియు క్రీడల కు సంబంధించిన పథకాల నుండి లాభపడుతున్నది మహిళలే అని ఆయన అన్నారు.

"దేశ జనాభా లో సగం సంఖ్య లో ఉన్న మహిళల తోడ్పాటు తో మనం ఎలా ఈ దేశాన్ని ముందుకు తీసుకు పోవచ్చు, మరి మహిళా శక్తి యొక్క సామర్థ్యాన్ని మనం ఎలా పెంచవచ్చు అనేది ఈ బడ్జెటు లో వెల్లడి అవుతున్నాయి." అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. మహిళ లు 7.5 శాతం వడ్డీ ని అందుకొనే అవకాశం ఉన్న మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ స్కీము ను గురించి ఆయన ప్రస్తావించారు. "మూడు కోట్ల గృహాల లో చాలా వరకు గృహాలు మహిళల పేరిట ఉన్నాయి. ఈ కారణం గా పిఎమ్ ఆవాస్ యోజన కు ఎనభై వేల కోట్ల రూపాయలు కేటాయించడం అనేది మహిళా సాధికారిత దిశ లో వేసినటువంటి ఒక అడుగు అని చెప్పాలి." అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. మహిళల కు వారి పేరిట ఎటువంటి సంపత్తి లేకపోవడం అనేది ఒక సంప్రదాయం గా నెలకొన్న స్థితి అందరికి తెలిసిందేబీ అయితే, పిఎమ్ ఆవాస్ తాలూకు మహిళా సాధికారిత కల్పన సంబంధి దృష్టి కోణాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. "కుటుంబం తీసుకొనేటటువంటి ఆర్థిక నిర్ణయాల లో మహిళల కు ఒక కొత్త వాణి ని పిఎమ్ ఆవాస్ ఇచ్చింది" అని ఆయన అన్నారు.

స్వయం సహాయ సమూహాల లో కొత్త యూనికార్న్ స్ ను తయారు చేయడాని కి వీలుగా ఆయా స్వయం సహాయ సమూహాల కు సమర్థన ను అందించడం జరుగుతుందన్న ప్రకటన ను గురించి ప్రధాన మంత్రి తెలియ జేశారు. మారుతున్న పరిస్థితుల ను దృష్టి లో పెట్టుకొని మహిళల కు సాధికారిత కల్పన కోసం దేశం యొక్క దార్శనికత ను గురించి ప్రధాన మంత్రి వివరించారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 11-03-2023


## రాముడిని ఎందుకు ఆరాధించాలి

రాముడు సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్

శ్రీరామ నవమి - 30 మార్చి, గురువారం

1) ధర్మం అంటే ఏమిటి? - అమరకోశం ప్రకారం ధ్రియతేవా జన ఇతి ధర్మం

2) మనకు తెలిసినది ధర్మం కాదు - మనం ఆచరించేదాన్ని ధర్మం అంటారు

3) ధర్మం ఎక్కడ నుండి వచ్చింది?

4) ధర్మం వేదాల ద్వారా మాత్రమే నిర్ణయించబడుతుంది.

5) ఈ వేదాలు అపౌరిషేయం - అవి శివుని ఊపిరి.

6) వేదాలు తప్ప ధర్మం అంటే ఏమిటో నిర్ణయించే హక్కు ఎవరికీ లేదు .

7) శ్రీరామాయణంను వేదం అని కూడా అంటారు. శ్రీరామాయణం వినడం/చదవడం & వేదాలు వినడం/చదవడం - రెండూ ఒకటే.

8) రావణుడిని చంపడం రామావతారం యొక్క ఏకైక లక్ష్యం అయితే, రావణుడిని చంపిన తరువాత శ్రీరాముడు తన అవతారాన్ని ముగించాలి.

9) కానీ రాముడు 11,000 సంవత్సరాలు భూమిపై ఉండి, భార్యను కలిగి ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చాడు.

10) ధర్మాన్ని అనుసరించి మనిషి జీవితాన్ని ఎలా గడపవచ్చో చూపించాడు.

1) సీతారాముల కంటే ఆదర్శ దంపతులు ఈ విశ్వంలో లేరు

2) భార్య, తండ్రి, తల్లి %డ% కుటుంబ సభ్యులను ఎలా ప్రేమించాలో రాముడు చూపించాడు.

3) రాముడు ఒక రాజ్యాన్ని ఎలా పరిపాలించాలో చూపించాడు (శ్రీరామ రాజ్యం)

4) కష్ట సమయాల్లో జీవితాన్ని ఎలా గడపాలో రాముడు చూపించాడు.

5) శ్రీరామ పట్టాభిషేకం / కళ్యాణం చేయడం అంటే ఈ భూమి మొత్తాన్ని ఆయనకు అప్పగించడం.

6) తాను దేవుడని రాముడు ఎప్పుడూ అంగీకరించలేదు.

7) రాముడు మనిషిగా పుట్టి తన జీవితాంతం మనిషిగా మాత్రమే జీవించాడు.

8) ధర్మాన్ని అనుసరించే వారికి - చెట్లు,జంతువులు దేవతలు & మొత్తం ప్రకృతి కూడా వారికి సహాయం చేస్తాయి.

ఒకప్పుడు పార్వతి దేవి ఈ ప్రశ్నను శివుడికి వేసింది -

విష్ణు సహస్రనామం చాలా సులభంగా చదివిన ప్రయోజనం ప్రజలకు ఎలా లభిస్తుంది?

అప్పుడు శివుడు ఇలా సమాధానమిచ్చాడు - ఈ క్రింది శ్లోకం ద్వారా లభిస్తుంది -

'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే, సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే'

అక్షరాలను సంఖ్యలుగా మార్చినట్లయితే, అప్పుడు

రా = 2 & మా = 5

రామ రామ రామ

2 ఐ 5 ఐ 2 ఐ 5 ఐ 2 ఐ 5 = 1000.

శ్రీరామాయణం ఎలా పుట్టింది?

1) ఎవరు గుణవంతుడు?

2) ఎవరు గొప్పపరాక్రమము కలిగినవాడు?

3) ఎవరు ధర్మము తెలిసినవాడు?

4) ఎవరు కృతజ్ఞుడు?

5) ఎవరు సత్యమైన వాక్కులు మాత్రమే కలవాడు?

6) ఎవరి సంకల్పము అత్యంత దృఢమైనది?

7) ఎవరు మంచి నడవడి కలవాడు?

8) ఎవరు అన్ని ప్రాణులకు హితము గూర్చే వాడు

9) ఎవరు విద్వాంసుడు?

10) ఎవరు ఎంతటి కార్యాన్నయినా సాధించేవాడు?

11) ఎవరు చూసే వారికి ఎల్లప్పుడు సంతోషము కలిగించేవాడు?

12) ఎవరు ధైర్యము గలవాడు?

13) ఎవరు కోపమును జయించిన వాడు?

14) ఎవరు కోపించినప్పుడు దేవతలు సైతం గజగజ వణకుతారు?

15) ఎవరు అసూయలేనివాడు?

16) ఎవరు కాంతి కలవాడు?

ఇన్ని లక్షణాలు ఒకే మనిషిలో ఉండి !

ఆ మనిషి భూమిమీద ఎప్పుడయినా నడయాడినాడా?

అసలు అలాంటివాడు ఒకడుండటం సాధ్యమయ్యేపనేనా?

అలాంటి వాడినెవరినయినా బ్రహ్మగారు సృష్టించారా?

ఇలా వాల్మీకి మహర్షి నారద మునిని అడిగారు - పై ప్రశ్నలకు సమాధానం శ్రీరామాయణం యొక్క మూలం.

శ్రీరామాయణం నుండి సమాజంలో ప్రస్తుత సమస్యలకు పరిష్కారాలు

1) ఎటువంటి నియమ నిబంధనలను పాటించకుండా కొంతమంది సంతోషంగా జీవిస్తున్నట్లు మనం చూస్తాము.

2) అవినీతికి గురైన & చట్టవిరుద్ధంగా డబ్బు సంపాదించేవారు

3) చెడు అలవాట్లు ఉన్నవారు చాలా ఆనందిస్తున్నారు.

4) ధర్మంగా సంపాదించే ప్రజలు పేదరికంలో జీవిస్తున్నారు & ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

5) ఈ ధర్మాన్ని ఆచరించడం వల్ల ఉపయోగం ఏమిటి?

6) ధర్మాన్ని ఆచరించడం వ్యవసాయం సాగు చేయడం లాంటిది.

7) విత్తనాలు నాటే వాడు చివరికి పంటను ఖచ్చితంగా పొందుతాడు.

8) కానీ అధర్మం ఇంటికి చిన్న అగ్నిని పట్టుకోవడం లాంటిది.

9) ఇది చిన్న అగ్ని అని మనం విస్మరిస్తే, అది మొత్తం ఇంటిని కాల్చేస్తుంది.

మనం ధర్మాన్ని పాటిస్తే, ధర్మం మనలను రక్షిస్తుంది.

1) కొన్ని కోట్ల కోట్ల కోట్ల జన్మల తరువాత, మానవ పుట్టుక బహుమతిగా ఉంటుంది.

2) ఇందులో, భారతదేశంలో జన్మించడం ఇంకా కష్టం.

3) ఇందులో, సనాతన ధర్మంలో జన్మించడం ఇంకా కష్టం.

4) ఇందులో, అన్ని అవయవాలతో పుట్టడం ఇంకా కష్టం.

5) ఇందులో, రామ నామం చెప్పడం ఇంకా కష్టం.

# సీతంరాజు సుధాకర్ విజయం కోసం కాపులు మద్దతు ఇవ్వాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ గెలుపునకు కాపులంతా మద్దతు పలకాలని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మురళీనగర్ బొత్స గ్రాండ్ లో జిల్లా అధ్యక్షలు పంచకర్ల రమేష్ ఆధ్వర్యంలో కాపు సంఘ సభ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాపుల సంక్షేమానికి ఎస్ రాజశేఖర్ రెడ్డి చూపిన చొరవ కన్నా, జగన్మోహన్ రెడ్డి చేసిన మేలు ఎంతో ఎక్కువగా ఉందని అన్నారు. తుని అల్లర్లలో అప్పటి ప్రభుత్వం పెద్ద ఎత్తున కాపులపై కేసులు పెడితే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని తొలగింప చేశారని ఆయన చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని అందించని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నారని సుబ్బారెడ్డి చెప్పారు. మంచి పాలన అందిస్తున్న జగన్మోహన్రెడ్డి పై ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు మోకాలు అడ్డు వేస్తున్నాయని ఆయన అన్నారు. వైసిపి అభ్యర్థి సుధాకర్ ను ఇక్కడి నుంచి గెలిపించి విశాఖ పరిపాలన రాజధాని కావాలన్న ఈ ప్రాంత ప్రజల మనోభావాన్ని తెలియ చెప్పాలని అన్నారు. అలాగే త్వరలో విశాఖకు తరలిరానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ గెలుపు ఒక బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు. త్వరలోనే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భీమిలి, గోపాలపట్నం ప్రాంతాలలోని కాపు కళ్యాణ మండపాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 26 శాతం మంది కాపులు ఉన్నారని, రాజకీయాలను ప్రభావితం చేసేది కాపులని అన్నారు. ప్రతి ఎన్నికలలో కాపులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాపు సామాజిక వర్గం మరింత బలపడిందని చెప్పారు. కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత మాటల్లో చెప్పలేమని, అవి అంకెల్లో కనిపిస్తున్నాయని అమర్నాథ్ చెప్పారు. గత ఎన్నికల్లో 31 మంది కాపు అభ్యర్థులకు జగన్మోహన్ రెడ్డి టిక్కెట్లు ఇవ్వగా, అందులో 27 మంది గెలిచారని, ఐదుగురు లోక్సభ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వగా వారంతా గెలిచారని అమర్నాథ్ తెలియజేశారు. జగన్ మోహన్ రెడ్డి క్యాబినెట్లో కాపు సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు.

మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సుకు పారిశ్రామికవేత్త ఎవరు రారని, పెట్టుబడులు రావని హేళన చేసిన తెలుగు దేశం పార్టీ నాయకులకు జగన్మోహన్ రెడ్డి దిమ్మ తిరిగేలా చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకంతో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయని ఆయన అన్నారు. ఇందులో మంత్రి అమర్నాథ్ కృషి కూడా ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ వంటివని, ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థిని గెలిపించి వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి తిరిగి అధికారంలోకి వస్తుందన్న సంకేతాన్ని జనాల్లోకి పంపాలని కోరారు.

విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ కాపులను ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు, మంత్రులను చేసి ఈ సామాజిక వర్గానికి జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానాన్ని కల్పించారని అన్నారు. విశాఖను పరిపాలన రాజధాని చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే, ప్రతిపక్షాలు దానిని అడ్డుకుంటున్నాయని అన్నారు. సీతంరాజు సుధాకర్ ను అఖండ మెజార్టీతో గెలిపించి, విశాఖకు రానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలకాలని కోరారు. అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మశ్రీ మాట్లాడుతూ, కాపులు ఎప్పుడూ వైసిపి వైపే ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విశాఖ ఉత్తరం నియోజకవర్గం ఇంచార్జ్ కేకే రాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఒక సామాజిక వర్గం కుట్రవలన, అమరావతి పై ఉన్న ప్రేమ వలన ఈ ప్రాంతాన్ని వెనక్కి నెట్టేసారని అన్నారు. ఇకనైనా ఉత్తరాంధ్ర ప్రజలు మేల్కొని పరిపాలన రాజధాని తెచ్చుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలో బ్యాలెట్ పేపర్ లో మూడవ సంఖ్యలో ఉన్న తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఈ సమావేశంలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ గుడివాడ అనూష, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శీను, కొండా రాజీవ్, గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాల్సిందే




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉద్యోగులపై రాజకీయ పెత్తనం ఎక్కువైందని,సీపీఎస్ ను రద్దు చేసి ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకో లేదు సరి కదా టీచర్ల పట్ల ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరించిందని, జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న డిమాండుతో సీపీఐ, ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించింది. ధర్నాలో ప్రభుత్వోద్యోగులను వేధించడం అనకాపల్లి సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి. వెంకటరమణ మాట్లాడుతూ టీచర్స్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యోగులు ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పడం అన్యాయమన్నారు. వలంటీర్లను ఎన్నికల ప్రచారానికి ఎందుకు వాడుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల పై రాజకీయ పెత్తనం ఎక్కువైందని టీచర్ల విషయం లో చాలా దుర్మార్గం గా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. సీఎం తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులను వేధించడం మానుకోవాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యదర్శి మాకిరెడ్డి .రామానాయుడు, పట్టణ సహాయ కార్యదర్శి కోన. లక్ష్మణ, పార్టీ నాయకులు గొర్లె.దేముడు బాబు, ఏ ఐ వై ఎఫ్. అధ్యక్ష కార్యదర్శి లు వేమల. కన్నబాబు, వియ్యపు రాజు, ఏ ఐ ఎ స్ ఎఫ్ జిల్లా కార్యదర్శి గొల్లి ఫణీంద్ర, సీపీఐ నాయకులు విత్తనాల. పోతురాజు, నరాల శెట్టి. సత్యనారాయణ, కొల్లి. సత్యారావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



పరవాడ, (విశాఖ సమాచారమ్): సీతంరాజు సుధాకర్ గారికి కి మద్దతుగా పరవాడ మండలం తానాం గ్రామంలో సీఎం. జగన్మోహన్ రెడ్డి బలపర్చిన వైకాపా.ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతం రాజు సుధాకర్ కు మద్దతుగా జడ్పిటిసి పి.యస్.రాజు శుక్రవారం ప్రచారం చేపట్టి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సీతం రాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేయాలని కోరారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల సమగ్ర అభివృద్ధికి విశాఖకు పరిపాలన రాజధాని తీసుకొస్తారని అన్నారు.

# అదాని సంస్థల అవకతకులపై కమిటీ వెయ్యాలి




పరవాడ, (విశాఖ సమాచారమ్): ఆదాని సంస్థలలో జరుగుతున్న ఆర్థిక అవకతవకలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పెందుర్తి నియోజకవర్గం నాయకులు మాజీ పీసీసీ మెంబెర్ కె స్ ఏ రామయ్య నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం లంకెలపాలెం భారతీయ స్టేట్ బ్యాంకు ముందు కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె స్ ఏ రామయ్య నాయుడు మాట్లాడుతూ దేశ ప్రజల ఆస్తి లాంటి భారతీయ స్టేట్ బ్యాంకు మరియు భారతీయ జీవిత భీమా సంస్థల మనుగడ దెబ్బతినెలా సుమారుగా 50 వేల కోట్ల రూపాయలు అప్పుగా ఆధాని సంస్థలు తీసుకొని ఆర్థిక నేరానికి పాల్పడ్డారు అని గడిచిన 9 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దొడ్డి దారిలో అప్పులు ఇప్పిస్తుందని అనేక మార్లు రాహుల్ గాంధీ చెప్పిన విషయం ఆధాని సంస్థల పై హిండెన్ బర్గ్ జరిపిన పరిశోధన నివేదికలో తేటతెల్లామయ్యింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ఆర్ నాయుడు, పెందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విన్న కోట రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ఎస్ నాయుడు, జిల్లా కార్యదర్శి కత్తెర శ్రీధర్, అనకాపల్లి అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు మలపు రెడ్డి కోటేశ్వరరావు రావు, బోయిన భాను మూర్తి యాదవ్, కశింకోట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సూరిశెట్టి ఆది బాబు తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే పక్కాగా జరగాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రీ సర్వే పక్కాగా జరగాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె చోడవరం మండలం దామునాపల్లిలో నిర్వహిస్తున్న రీ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే వలన వచ్చే లాభాలను గూర్చి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ,ఖచ్చితత్వంతో చేయాలన్నారు. అనంతరం ఆమె గ్రామస్తులతో మాట్లాడారు. రీ సర్వేపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇప్పుడు చేస్తున్న రీ సర్వే గురించి అధికారులు రైతులకు గ్రామస్తులకు వివరంగా చెబుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం తహసిల్దార్ తిరుమల బాబు, మండల సర్వేయర్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.


## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి



గాజువాక, (విశాఖ సమాచారమ్): మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని సీనియర్ సీనియర్ పాత్రికేయులు తిలక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవలో భాగంగా మల్కాపురం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో హార్బార్ సహాయ కమిషనర్ శిరీష సీనియర్ పాత్రికేయులు తిలక్ మల్కాపురం సి. ఐ లూథెర్ బాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని చెల్లిగా అక్కగా అమ్మగా అత్తగా అవ్వగా తన జీవితాంతం ఎన్నో పాత్రలు పోషించగల స్త్రీ కు పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు, అనంతరం ఏసీపీ శిరీష మాట్లాడుతూ ఆపదలో చిక్కుకున్న మహిళలు సహాయం కోరిన వెంటనే అక్కడకు పోలీసులు చేరుకుని రక్షణ కల్పించే వ్యవస్థ కొరకు వినూత్నమైన ఫీచర్లతో,ఆధునిక సాంకేతిక వ్యవస్థతో రూపొందించిన'దిశ' మొబైల్ యాప్ ను మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ ''యాప్ దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతూ జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులను పొందినన్నారు. సీఐ లూథెర్ బాబు మాటలు ఆడుతూ ప్రతి మహిళా తన కుటుంబానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేమని, సమాజ అభివృద్ధిలోను, కుటుంబాలను తీర్చిదిద్దడంలోను మహిళల విధేయతకు విలువకట్టలేము అన్నారు. సోషల్ మీడియా పట్ల మహిళలో జాగ్రత్త గా ఉండాలని ఈరోజుల్లో రోజు చాలా మంది మహిళలు సోషల్ మీడియా వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని తగు జాగ్రత్తలు తీసుకువాలని చెప్పారు.. అనంతరం వుమన్ కౌన్సెర్స్ సచివాలయ సిబ్బందికి మెమోటోలు ఏసీపీ ,సీఐ లు చేతులు మీదుగా అందచేశారు. కార్యక్రమంలో మల్కాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ కు మద్దతుగా 80వ వార్డులో వైసిపి. . ప్రచారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జివిఎంసి 80 వ వార్డులో ఉన్న పట్టభద్రులను కలిసి ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి బలపరచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి విజయం చేకూర్చాలని వార్డ్ ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు కోరారు. శనివారం , గవరపాలెం, అంబేద్కర్ నగర్, తాడి, రాజుపాలెం, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం లో. వైసీపీ నాయకులు. కర్రి శివ నారాయణ, కొణతాల సన్యాసిరావు, సోముల లక్ష్మణరావు, సాంబ, మద్దాల పైడిరాజు, శ్రీను పిల్లి రాజేశ్వరరావు, దాడి శివ సూర్యనారాయణ, శేఖరు, దొడ్డి చంద్ర గృహసారధులు , నాయకులు, పాల్గొని పట్టభద్రుల దగ్గరకు వెళ్లి సీతంరాజు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యతఓటు వేయాలని అభ్యర్థించారు.

## పోలింగుకు ఏర్పాట్లు పూర్తి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలియజేసారు. ఎం.ఎల్.సిల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికలకు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్యాలెట్ బాక్సులు సీల్ చేసినపుడు, ఓపెన్ చేసే సమయాల్లో వీడియో తప్పనిసరిగా తీయించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కలెక్టర్లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ విధానంపై పోలింగు అధికారులకు, సహాయ పోలింగు అధికారులకు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ మరియు స్ట్రాంగ్ రూమ్ లకు పంపేందుకు రవాణా సదుపాయాలను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రంలో సుదర్శన ఆళ్వార్ కు ప్రత్యేక పూజలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుదర్శన ఆళ్వార్ కు ప్రత్యేక పూజలు చేశారు .శుక్రవారం ఉదయం చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన ఆళ్వార్ కు అభిషేకము ,అర్చన ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాలు నడుమ ప్రపంచ శాంతిని కోరుతూ సుదర్శన హెూమం గావించారు . ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

## 14వ తేదీన డీ వార్మింగ్ డే



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంధర్భంగా మార్చి 14వ తేదీన విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ వైద్య, విద్యాశాఖాధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరు కార్యాలయ వీడియోకాన్ఫరెన్స్ హాలునందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టరు విడుదల చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని విద్యాసంస్థలకు మందుల పంపిణీకి ఎంపీడీఓలు నోడల్ అధికారులుగా ఉంటారని, 10వ తేదీ నాటికి అన్ని విద్యా సంస్థలకు అల్బెండజోల్ మాత్రల సరఫరా పూర్తిచేసి, నివేదిక అందచేయాలన్నారు. జిల్లాలోగల విద్యాసంస్థల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, పాలిటెక్నిక్ కళాశాలలు, మొదటి సంవత్సరం డిగ్రీ కళాశాలలు మండల అభివృద్ధి కార్యాలయాల నుండి ట్యాబ్లెట్లను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం లాభసాటి కావాలి



విజయనగరం: వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా చేయాల్సిన అవసరం ఉందని, దీనికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. మారుత్ కంపెనీ తయారు చేసిన వ్యవసాయ డ్రోన్ ఎజి365 అగ్రికాప్టర్ పై, గాజులరేగ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నాబార్డ్ ఆధ్వర్యంలో శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు ఈ డ్రోన్ గురించి వివరించి, పొలంలో ఎగురవేసి, ఎరువులను పిచికారీ చేసే విధానాన్నిప్రయోగాత్మకంగా చూపించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, వ్యవసాయంలో ఉత్పత్తి, ఉత్పాధకత పెరగాలంటే, కొత్త పద్దతులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. ఆధునిక పరిజ్ఞానాన్ని, సాంకేతికతను వ్యవసాయానికి వినియోగించడం వల్లే విదేశాల్లో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని, మనకంటే రెట్టింపు ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. మన దగ్గర కొత్త పద్దతులను, ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే కాకుండా, మార్కెటింగ్ సౌకర్యాలను మరింత మెరుగుపర్చాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. చిన్న, సన్నకార రైతులు తమ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావాలంటే, రైతు సంఘాలుగా ఏర్పడాలని సూచించారు. దీనివల్ల బేరం ఆడే శక్తి పెరుగుతుందన్నారు. రైతులు సమీకృతం కావాలని, రైతు సంఘాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

పంటలను ప్రాసెస్ చేయడం, ప్యాకేజ్ చేయడం ద్వారా, వాటికి అదనపు విలువ సమకూరుతుందని, తద్వారా చక్కని గిట్టుబాటు ధరలను పొందవచ్చునని జెసి సూచించారు. డ్రోన్ లాంటి ఖరీదైన పరికరాలను కొనుగోలు చేయాలంటే, చిన్నసన్నకార రైతులకు సాధ్యం కాదని, సంఘంగా ఏర్పాటై కొనుగోలు చేస్తే అందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ శాఖల నుంచి ఆర్థిక సహకారంతో డ్రోన్‌లు, ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలను కొనుగోలు చేసుకోవచ్చునని అన్నారు. ఇటువంటి ఆధునిక యంత్ర పరికరాలవల్ల వ్యవసాయానికి అయ్యే పెట్టుబడి తగ్గుతుందని, డబ్బు, సమయం కూడా ఆదా అవుతుందని సూచించారు. ప్రయోగాత్మకంగా మండలానికి మూడు డ్రోన్‌లను అందజేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందని జెసి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.టి.రామారావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, నాబార్డు డిడిఎం నాగార్జున, శ్రీనివాసరావు తదితర వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, వ్యవసాయ విద్యార్థులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రతను ఎదుర్కొనుటకు చర్యలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఈ ఏడాది వేసవి తీవ్రంగా ఉంటుందని ఐఎండీ ఆదేశాలు జారీచేసిన దృష్ట్యా ముందు జాగత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఇతర పథకాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వేసవి తీవ్రతను ఎదుర్కొనుటకు వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఒ.ఆర్.ఎస్., జింక్, పారాసెటమాల్ వంటి అన్ని అవసరమైన మందులు ఆశా వర్కర్ స్థాయి నుండి సిద్దంగా ఉంచాలని తెలిపారు. వృద్ధులు, నవజాత శిశువులు మరియు గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, సాధ్యమైనంతవరకు మండే ఎండలో పని చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనులను పనులను 11గంటలకు ముగించి మధ్యాహ్నం 3 గంటల తర్వాత మరల ప్రారంభించేలా రీషెడ్యూల్ చేయాలన్నారు. పని ప్రదేశాలు మరియు ప్రముఖ ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు పథకంలో కోవిడ్ తదనంతరం యిబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. నాడు-నేడు పనులు, మహిళలు, బాలికలలో పోషకాహారలోపం, మధ్యాహ్న బోజనపథకం, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విద్యుత్, పోలీసు తదితరశాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే పంపించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది అయిన ఇంజనీరింగు అసిస్టెంట్స్, మహిళాపోలీసు, వెల్ఫేర్, ఎడ్యుకేషను అసిస్టెంట్స్ వారి లక్ష్యాల మేరకు పాఠశాలలను సందర్శించి వివరాలను సంబంధిత యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్ పంపిణీ చేసి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్.సి.డి./ సి.డి. సర్వే నిర్వహించాలన్నారు. ఇరిగేషనుకు సంబంధించి 50 ఎకరాలకు నీరందించే మైక్రో ఇరిగేషను ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనుటకు అవసమైన ప్రణాళిక సిద్ధంచేయాలని, మంచినీటి సరఫరా పధకాలను తనిఖీచేసి చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర్రాజు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ పేరుకు ఎదురుగా తమ మొదటి ప్రాధాన్యత ఓటు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభా హైమావతిఉత్తరాంధ్ర మూడు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎన్నికలలో వైసీపీ తరుపున పోటీ చేయుచున్న ఎమ్మెల్సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం నియోజక వర్గం పురపాలక సంఘం 19 వార్డు, ప్రైవేట్ పాఠశాలలు సురేష్ స్కూల్, శ్రీజన్ నారాయణ పాఠశాలలో శుక్రవారం పార్టీ పరిశీలకులు శోభా హైమావతి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పర్యటించి ఘనంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వార్డులలో గల ఓటర్లను, ఉపాధ్యాయులను నేరుగా కలుసుకుని బ్యాలెట్ పేపర్లో గల సీరియస్ నంబర్ 3 కి ఎదురుగా గల సీతంరాజు సుధాకర్ పేరుకి ఎదురుగా ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే పార్టీ పరిశీలకులు ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జేసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ వి శంకర్రావు, కౌన్సిలర్లు తెలుగు బొదయ్యా, అర్ చిన్నం నాయుడు, పి జయంతి, స్టేట్ డైరెక్టర్లు జె శ్రీదేవి, చెవిటి వెంకటరమణ, కో ఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్ జీ గాయత్రి, నాయకులు అర్విఎస్ కుమార్, కే వేణు కుమరీ, తాడ్డి శంకర్రావు, ఎస్ శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, వి నేతాజీ, జీ ప్రభావతి, జీ భాగ్యవతి, బి సురేష్, రెడ్డి, పీరయ్య, ఈశ్వరరావు, పిఓసి లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ ) ఏ.పి రాష్ట్ర కార్యవర్గం " స్త్రీ పురుష సమానత్వంకై పోరాడుదాం! పితృస్వామ్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం! " అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుండి 10 వరకు ర్యాలీలు, సభలు సదస్సులు జరపమని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా మార్చి 10న పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం కోరీ గ్రామంలో పి.ఓ.డబ్ల్యూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, సభ జరిగాయి. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పి.రమణి, ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొత్స నర్సింగరావు, అరుణోదయ రాష్ట్ర కోశాధికారిణి ఎస్.జయలక్ష్మి మాట్లాడారు.వక్తలు మాట్లాడుతూ " దేశంలో మహిళలపై రోజు రోజుకి అత్యాచారాలు పెరుగుతున్నాయని, నిందితులు సులువుగా శిక్షల నుండి తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ముందు అందరూ సమానమని చట్టాలు చెబుతున్నా పురుషులతో పాటు సమాన హక్కులు దక్కడం లేదని, స్త్రీ రెండో తరగతి పౌరురాలుగానే చూడబడుతోందనీ, సమాన పనికి సమాన వేతనం లభించడం లేదని, స్త్రీల శ్రమకు విలువ లేకుండా పోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ఏలుతున్న బిజెపి మనువాద భావజాలాన్ని ప్రచారం చేస్తూ మహిళలపై మరింత అణచివేత పెరిగేలా వ్యవహరిస్తుందని, మధ్యకాలం నాటి ఫ్యూడల్ సంస్కృతిని, ఆచారాలను అమలులోకి తేవడానికి పూనుకున్నదని విమర్శించారు. "" మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతూనే దోపిడీ వ్యవస్థ నిర్మూలనకై సాగుతున్న పోరాటాల్లో భాగస్వామ్యమై పురుషులతో పాటు కలిసి ఉద్యమించాలని కోరారు.

## కోరెడ్ల రమాప్రభను గెలిపించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రానున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా పార్వతీపురం మన్యం జిల్లా ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్వతీపురం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని కోరుతూ ప్రచార గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. అవిష్కరణలో సిఐటియు జిల్లా కార్యదర్శి వై.మన్మధరావు, కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఏఐటీయూసీ నాయకులు జీవ, పెన్షనర్ల సంఘం నాయకులు మరిశర్ల సత్యంనాయుడు, మధ్యాహ్నం భోజనం నాయకులు శాంతి, తులసి, శ్రామిక మహిళా సంఘం నాయకులు వి.ఇందిరా, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు బి.సూరిబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మామిడి శ్రీను, డివైఎఫ్ఐ నాయకులు బంటు ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాచలం, రాజు, రాజశేఖర్, ఎల్ఐసి పార్వతీపురం బ్రాంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేయుచున్న ప్రభుత్వ ,కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం, విద్యారంగం అభివృద్ధి మార్పుల కోసం, స్త్రీల అభ్యున్నతి కోసం కోరెడ్ల రమాప్రభని గెలుపుంచుకోవాలని, ఆ గెలుపు ద్వారానే ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కనుక నిరంతరం కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ ప్రకటన ద్వారా ఉద్యోగులకు, కార్మికులకు, పెన్షన్లకు, నిరోద్యోగులకు, పట్టభద్రులకు కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ కుమార్ అన్నారు. పార్వతీపురం సురేష్ పాఠశాలలో శుక్రవారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని రవాణా శాఖ నిర్వహించింది. విద్యార్థి దశలో నిబంధనలు పాటించడం వలన అలవాటుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. మంచి అలవాటు జీవితానికి మంచిదని చెప్పారు. అందరూ రహదారులను ఉపయోగిస్తారని, అయితే కొద్దిపాటి అవగాహనతో ప్రమాదాలు నివారించవచ్చని ఆయన అన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, చుట్టు ప్రక్కల వారికి, స్నేహితులకు తెలియజేయాలని తద్వారా అందరూ నిబంధనలు పాటించి సంతోషంగా ఉండగలరని చెప్పారు. అధిక వేగం ప్రమాదాలకు కారణం అవుతుందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు పాటించక, వేగంగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని, కుటుంబాలు కష్టాల్లో పడుతున్నాయని ఆయన చెప్పారు. రహదారి దాటేటప్పుడు రెండు వైపులా గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ వైద్యులు డా. డి. నారాయణ రావు, ఏఎస్ ఐ టి. భాస్కర రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సాహు, కరస్పాండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మత్స్యకారులు చేపల పెంపకంలో మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి వి. తిరుపతయ్య తెలిపారు. సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలోని వెంపడాలో నక్ష ప్రాజెక్టు ద్వారా షెడ్యూలు తెగల మత్స్యకారులకు ఏర్పాటుచేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొని శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు మంచియాజమాన్య పద్ధతులు, నూతన సాగువిధానాలు పాటించి మెరుగైన దిగుబడులు సాధించాలన్నారు. చేపలకు సంబంధించి తాజాగాగల, పరిశుభ్రమైన చేపలకు డిమాండు ఉంటుందని, అటువంటి చేపలను మార్కెటింగు చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయన్నారు. వెంపడా అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ శిక్షణ పొంది సర్టిఫికెట్ తీసుకున్న వారు చేపలు పెంపకం కొరకు ఎన్.ఎఫ్.డి.బి. ద్వారా గాని నాబార్డ్ ద్వారా రుణంపొందుపొందవచ్చునని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మంచినీటలో రొయ్యలు, చేపలు పెంపకం, సాగులో మెలకులు, నూతన యాజమాన్య పద్ధతులపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో వెంపడా ఫీల్డ్ అసిస్టెంట్ రాము, మండలమత్స్యశాఖ అభివృద్ధి అధికారి నాగమణి, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ అప్పన్న, మత్స్యశాఖ అధికారులు ఎస్టీ మత్స్యకార సంఘం సభ్యులు, గ్రామ సర్పంచ్ హాజరైనారు.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?



వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

## యోగీ ఆదిత్యనాథ్ చేతికి ఓబీసీ కమిషన్ రిపోర్ట్- మున్సిపల్ పోరులో కోటా అమలుకు రెడీ



యూపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ కోటా అమలుతో ప్రత్యర్థులను చావుదెబ్బ కొట్టేందుకు ప్రయత్నిస్తున్న సీఎం యోగీ ఆదిత్యనాథ్.. తాజాగా మరో అస్త్రం సంధించారు. హైకోర్టు ఓబీసీ కోటాకు నో చెప్పిన నేపథ్యంలో దాన్ని చట్టబద్ధం చేసేందుకు వీలుగా ఓబీసీ కమిషన్ ను నియమించిన యోగీ.. తాజాగా ఈ నివేదికను అందుకున్నారు. ఇక దాన్ని అమలు చేయడం ఒక్కటే మిగిలింది. దీంతో స్థానిక పోరు రసవత్తరంగా మారబోతోంది.

యూపీలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు రిజర్వేషన్ల అంశాన్ని పరిశీలించేందుకు యోగీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిషన్ తన నివేదికను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సమర్పించింది. కమిషన్ ఛైర్మన్ జస్టిస్ (రిటైర్డ్) రామ్ అవతార్ సింగ్, ఇతర సభ్యులు నిన్న సాయంత్రం సీఎంకు తమ నివేదికను సమర్పించినట్లు యూపీ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శిశిర్ పిటిఐకి తెలిపారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)లకు రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ చేసిన సిఫారసులకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఓబీసీ కోటా అమలు కోసమే ఈ కమిషన్ ను నియమించినందున దానికి అనుకూలంగానే రిపోర్ట్ ఉన్నట్లు మరికొందరు చెబుతున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో అలహాబాద్ హైకోర్టు ముసాయిదా ఎన్నికల నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ఒకరోజు తర్వాత ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓబీసీ కమిషన్‌ను నియమించింది. హైకోర్టు తీర్పు తర్వాత ఓబీసీలకు రిజర్వేషన్లు లేకుండా పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించబోమని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తేల్చిచెప్పి మరీ ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

# అవినాష్ కు షాకిచ్చిన సునీత!



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణ తెలంగాణకు మారాక సీబీఐ దూకుడు పెంచింది. ఇప్పటికే కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని రెండుసార్లు విచారించింది. అలాగే ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి సునీల్ యాదవ్ దస్తగిరి ఎర్ర గంగిరెడ్డి తదితరులను కూడా కడప జైలు నుంచి హైదరాబాద్ కు పిలిపించుకుని విచారించింది.

వివేకా హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి మరోసారి సీబీఐ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మార్చి 5 రాత్రి పులివెందులలోని ఆయన ఇంటికి వెళ్లి మరీ సీబీఐ అధికారులు నోటీసులు అందజేశారు. మార్చి 10న హైదరాబాద్ సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో వైఎస్ అవినాష్ రెడ్డి ముచ్చటగా మూడోసారి సీబీఐ విచారణకు హాజరయ్యారు. తొలిసారి జనవరి 28న రెండోసారి ఫిబ్రవరి 24 అవినాష్ సీబీఐ విచారణకు హైదరాబాద్ లో హాజరైన సంగతి తెలిసిందే.

మరోవైపు విచారణలో భాగంగా.. సీబీఐ తనపై తీవ్రమైన చర్యలు తీసుకోకుండా ఆదేశించాలంటూ మార్చి 9న తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. వివేకా హత్యపై గంగిరెడ్డి చెప్పారంటూ దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం మినహా తాను నేరంలో పాల్గొన్నట్టు ఎలాంటి ఆధారాలూ లేవని అవినాష్ రెడ్డి పిటిషన్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. సీబీఐ ఎవరో చెప్పినట్టు విచారణ చేస్తోందని.. తాను చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని.. తననే నేరస్తుడనని నిరూపించేలా సీబీఐ విచారణ సాగుతోందని అవినాష్ రెడ్డి తన పిటిషన్ లో పలు అభ్యంతరాలను లేవనెత్తారు.


అంతేకాకుండా వైఎస్ వివేకానందరెడ్డి చెక్ పవర్ ను ఆయన కుటుంబ సభ్యులు రద్దు చేశారని ఆయనకు రెండో వివాహమైందని.. కుమారుడు కూడా ఉన్నారని అవినాష్ రెడ్డి తన పిటిషన్ లో సంచలన ఆరోపణలు చేశారు. దీంతో ఆస్తి అంతా రెండో భార్య కుమారుడు పేరు రాస్తారని భావించిన సునీత ఆమె భర్తే వివేకాను హత్య చేసి ఉండొచ్చని అవినాష్ రెడ్డి తన పిటిషన్ లో సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా వివేకా కుమార్తె సునీత.. చంద్రబాబు బీటెక్ రవి ప్రభావాలను లోనై తనపైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ నేపథ్యంలో వైఎస్ అవినాష్ రెడ్డి వేసిన రిట్ పిటిషన్ లో వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆమె ఇంప్లీడ్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టులో దాఖలు చేశారు.

మరోవైపు వైఎస్ వివేకా కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో మార్చి 10న మధ్యాహ్నం వాదనలు ప్రారంభమయ్యాయి. అవినాష్ రెడ్డి దాఖలు చేసిన రిట్లో వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ నేపథ్యంలో అవినాష్ రెడ్డి ప్రస్తుతం ఎక్కడ ఉన్నారని హైకోర్టు ప్రశ్నించింది. ఆయన సీబీఐ విచారణకు వెళ్లారని.. విచారణకు పూర్తిగా సహకరిస్తున్నారని ఆయన తరుపు లాయర్ కోర్టుకు తెలిపారు. ఇంతకు ముందు విచారణల్లో రెండు దఫాలుగా అవినాష్ రెడ్డి నుంచి తీసుకున్న స్టేట్మెంట్లు పరిగణలోకి తీసుకోవద్దని ఆయన లాయర్ కోర్టుకు తెలిపారు. జనవరి 28 ఫిబ్రవరి 24వ తారీఖున చేసిన విచారణ స్టేట్మెంట్లపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. గత రెండుసార్లు జరిపిన విచారణ స్టేట్మెంట్స్ ను పక్కన పెట్టాలని అవినాష్ న్యాయవాది విన్నవించారు. రెండుసార్లు సీబీఐ జరిపిన విచారణ ఆడియో వీడియో రికార్డింగ్ చేయలేదన్నారు. రెండుసార్లు విచారణ ముగిసిన అనంతరం అవినాష్ రెడ్డి నుంచి సీబీఐ సంతకాలు తీసుకోలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. 40 నుంచి 50 సార్లు అవినాష్ రెడ్డి స్టేట్మెంట్లు సీబీఐ ఎస్పీ రాంసింగ్ ఎడిట్ చేశారని చెప్పారు. అవినాష్ రెడ్డి సంతకం లేనందున స్టేట్మెంట్లు మార్చి ఉండొచ్చన్నారు.

సీబీఐ విచారణను ఆడియో వీడియో రికార్డింగ్ చేయాలని అవినాష్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణకు పూర్తిగా అవినాష్ సహకరిస్తున్నారన్నారు. మార్చి 10న హాజరుకావాలని సీబీఐ నోటీసులు ఇచ్చిందన్నారు. దీంతో ఆయన తాజాగా విచారణకు హాజరయ్యారన్నారు. వివేకా హత్య కేసులో అసలు నేరస్థుడు ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి అని వెల్లడించారు. అవినాష్ ను విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరారు. సీబీఐ విచారణ కు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఇప్పటి వరకు సహకరించామని.. ఇక ముందు కూడా సహకరిస్తామని అవినాష్ రెడ్డి తరుపు లాయర్ కోర్టుకు హామీ ఇచ్చారు.

# వణికిస్తున్న హెచ్3ఎన్2 వైరస్



దేశంలో హెచ్3ఎన్2 వైరస్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఇప్పటికే కర్ణాటక, హర్యానాలో హెచ్3ఎన్2 వైరస్ కారణంగా ఇద్దరు మరణించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు శుక్రవారం తెలిపాయి. "హాంకాంగ్ ఫ్లూ" అని కూడా పిలువబడే ఇన్ఫ్లుఎంజా కేసులు భారతదేశంలో క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 90 హెచ్3ఎన్2 వైరస్ కేసులు నమోదయ్యాయి, హెచ్1ఎన్1 వైరస్ కేసుల సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. ఇన్ఫ్లుఎంజా సోకిన వారికి జ్వరం, చలి, దగ్గు, ఊపిరి ఆడకపోవడం, గురక వంటి లక్షణాలు ఉంటాయి. వికారం, గొంతు నొప్పి, విరేచనాలు కూడా అవుతాయట. హెచ్3ఎన్2 గతంలో దేశంలో అనేక ఇన్ఫ్లుఎంజా వ్యాప్తికి కారణమవుతోంది.

ఇది ఇన్ఫ్లుఎంజా వైరస్, ఇది శ్వాసకోశ సమస్యకు కారణమవుతుంది. ఈ వైరస్ పక్షుల నుంచి కూడా సోకుతుంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్, హెచ్3ఎన్2 అనేది ఇన్ఫ్లుఎంజా ఎ వైరస్ ఉప రకం. ఇన్ఫ్లుఎంజా అంటు వ్యాధి. ఇది దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. వైరస్ ఉన్న ఉపరితలాన్ని తాకి నోరు లేదా ముక్కును తాకినట్లయితే వైరస్ వ్యాపించే అవకాశం ఉంది. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, అంతర్లీన వైద్య సమస్యలతో బాధపడుతున్న ఈ వైరస్ వల్ల ఎక్కువగా ప్రభావితం అవుతారు.

పల్స్ ఆక్సిమీటర్ సహాయంతో ఆక్సిజన్ స్థాయిని నిరంతరం చెక్ చేసుకోవాలి. ఆక్సిజన్ సంతృప్త స్థాయి 95 శాతం కంటే తక్కువగా ఉంటే, డాక్టర్ ను సంప్రదించాలి.

సరైన విశ్రాంతి తీసుకోవడం, ద్రవపదార్థాలు ఎక్కువగా తాగడం, జ్వరాన్ని తగ్గించడానికి ఎసిటమైనోఫెన్ లేదా ఇబుప్రోఫెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ పెయిన్‌కిల్లర్‌లను ఉపయోగించడం చేయాలి. రోగికి తీవ్రమైన లక్షణాలు ఉంటే లేదా సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లయితే, డాక్టర్ సంప్రదించాలి.

## వైసీపీ ఎమ్మెల్సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గారికి అఖండ మెజారిటీ అందించడమే లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మూడు ఉమ్మడి జిల్లాల ఉత్తరాంధ్ర పట్టబధ్రుల వైసీపీ ఎమ్మెల్సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదేశాల మేరకు పార్వతీపురం మండలం సంఘం వలస పంచాయతీ పరిధి లోని అడ్డురు వలస,చోక్కపు వాని వలస గ్రామాల్లో ఘనంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను నేరుగా వారి ఇంటి వద్దనే కలుసుకుని తమ అభ్యర్థికి 1వ ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వైఎస్ఆర్సి ఎంపీపీ మజ్జి శోభారాణి కోరడం జరిగింది. విద్యావంతుడైన సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అన్ని వర్గాల వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,ఎంపీపీ ప్రతినిధి మజ్జి చంద్ర శేకర్,%యిఎం% మండల కన్వీనర్ బంకపల్లి వాసుదేవ రావు,సర్పంచ్ బడే శ్రీరంజన్,రామకృష్ణ, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 13వ తేదీ సోమవారం నాడు జరగనున్న ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ పై గల సీరియల్ నెంబర్ 3 కి ఎదురుగా గల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గారి పేరుకు ఎదురుగా ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పార్వతీపురం పురపాలక సంఘం, 19వ వార్డులో గల వైకేఎం నగర్ కాలనీలో గ్రాడ్యేయేట్ ఓటర్లను అభ్యర్థించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతీ ఒక్క ఓటర్ ఇంటికి వెళ్ళి సీఎం వైఎస్ జగన్ ప్రతిపాదించిన అభ్యర్థిని తప్పక గెలిపించు కొవాలని, మన ఉత్తరాంధ్ర జిల్లాల ఆకాంక్ష విశాఖను పరిపాలన రాజధానిగా సాధించుకుందాం అని అందుకు తప్పక మన పార్టీ అభ్యర్థిని గెలిపించు కావాలని పేరు పేరునా అభ్యర్థించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జేసిఎస్ కన్వీనర్ గోర్లి మాధవరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ వి శంకర్రావు, కౌన్సిలర్లు తెలుగు బొదయ్యా, అర్ చిన్నం నాయుడు, పి జయంతి, స్టేట్ డైరెక్టర్లు జే శ్రీదేవి, చెవిటి వెంకటరమణ, కో ఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్ జీ గాయత్రి, నాయకులు అర్వీఎస్ కుమార్, కే వేణు కుమరీ, తాడ్డి శంకర్రావు, ఎస్ శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, వి నేతాజీ, జీ ప్రభావతి, జీ భాగ్యవతి, బి సురేష్, బి వాసుదేవరావు, రెడ్డి, పీరయ్య, ఈశ్వరరావు, పిఓసి లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సేవలు వేగవంతం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సేవలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ టెలికాం మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (సెక్యూరిటీ) మనోజ్ కుమార్ తో గురువారం సెల్ టవర్ల ఏర్పాటుపై చర్చించారు. జిల్లాలో మారుమూల ప్రాంతాలు, మొబైల్ సేవల అవసరాలపై జిల్లా మాప్ ద్వారా వివరించారు. జిల్లాలో 182 టవర్లు మంజూరు అయ్యాయని ఆయన చెప్పారు. బి.ఎస్.ఎన్.ఎల్, జియో, ఎయర్ టెల్ సంస్థలు టవర్లు నిర్మిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో టవర్లు రావడం వలన కమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తాయని, ప్రజలకు బాహ్య ప్రపంచానికి అనుసంధానం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తుందని, టవర్లు వేగవంతంగా పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా, వైద్య ఆరోగ్య సేవలు, ఇతర సేవలు అందించుటకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఎంత వేగంగా సిగ్నల్ లను విడుదల చేసి, వినియోగం లోకి తీసుకువస్తే అంత ఉపయోగం ఉంటుందని ఆయన తెలిపారు. మే చివరి నాటికి కనీసం వంద టవర్లు వినియోగంలోకి వచ్చుటకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టెలికాం మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (సెక్యూరిటీ) మనోజ్ కుమార్ మాట్లాడుతూ టవర్లు వేగంగా నిర్మించి సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టెలికాం అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రులారా వైసిపి పార్టీకి నమ్మి ఓటేసి మోసపోకండి?



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అరకు వ్యాలీ మీడియా మిత్రుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఏపీసీసీ డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ పట్టభద్రులారా. ఉద్యోగ మేధావులారా నమస్కారములు. ఒక్కసారి ఆలోచించండి కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ పార్టీ రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి వైసీపీ పార్టీ ప్రజా పరిపాలనలో పూర్తిగా విఫలమైంది గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు అదేవిధంగా జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు ఒక్కొక్క వ్యక్తికి ఇస్తామని అబద్ధపు. వాగ్దానం ఇచ్చింది నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని పెంచి మోసం చేసింది బిజెపి పార్టీ అదేవిధంగా వైసీపీ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు. పాత పెన్షన్ అమలు మరియు ప్రతిసంవత్సరం ప్రత్యేక జాబ్ క్యాలెండర్ తీస్తానని నిరుద్యోగులకు ప్రతినెల 2500 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిన మాట అమలు చేయక కొత్త నాటకం ఆడుతున్నారు గిరిజన హక్కులు చట్టాలు ఈ రెండు పార్టీలు కలిసి తుంగల్లో తొక్కుతున్నారు 1/70 చట్టాన్ని.ఉల్లంఘించి ఆదాన్ని. అంబానీలకు అనంతగిరి మండలంలో మరియు చింతపల్లి మండలంలో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కట్టబెట్టడానికి పూనుకున్నారు అదేవిధంగా గిరిజనులకు గుండెకాయ లాంటి జి.ఓ నెంబర్ 3 రద్దు అయిన మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు దీని మీద నోరు మెదపకుండా గిరిజన నిరుద్యోగులకు మోసం చేస్తున్నారు గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేసి గిరిజన విద్యార్థులకు మోసం చేశారు. రెండు నెలల క్రితం రాష్ట్రంలో ఏకలవ్య పాఠశాలలో గిరిజనులకు అర్హత ఉన్నాప్పటికీ గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా గిరిజ నేతరులకు అవకాశం కల్పించి గిరిజన నిరుద్యోగులకు మోసం చేశారు ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించకుండా గిరిజన విద్యార్థులు శిశు మరణాలకు రాష్ట్ర ప్రభుత్వం కారణమైంది.

ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు వాగ్దానాలు ఇచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి పట్టభద్రులకు మేధావులకు మోసం చేయడానికి ముందుకు వచ్చింది దీనిని తిప్పి కొట్టి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కోసం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా తెచ్చేది కాంగ్రెస్ పార్టీ ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఉజ్వల భవిష్యత్తు వేసే కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారు బలపరిచిన అభ్యర్థి శ్రీ కొణతాల శ్రీనివాస్ గారికి మొదటి ఓటు వేసి గెలిపిస్తారని కాంగ్రెస్ పార్టీ నుండి పట్ట బద్రుల మేధవులకు ఉద్యోగ. ఉపాధ్యా మేధావులకు కోరుచున్నాము దేశ రక్షణ దేశ సంపద ప్రజల రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే. దేశ రాష్ట్ర ఉజ్జల భవిష్యత్తు అని.ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్ర పోతురాజు, దుంబ్రిగుడమండల అధ్యక్షుడు గొల్లోరి దయానిది, ప్రధాన కార్యదర్శి తేడాబారికి.బిమరావు, ఉపాధ్యక్షుడు బాక సులోచన, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిల్లో జగనాదం , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం , కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ని మధు నాయుడు లంకేతవీటి నాయుడు, పూజారి దామోదర్, గొల్లోరి సుందర్రావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తలనొప్పి నుంచి శ్వాసకోశ సమస్యల వరకు.. పుదీనా నూనెతో ఎన్ని సమస్యలు తగ్గిపోతాయో..!



పుదీనా నూనె శ్వాసకోశ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. తలనొప్పి, మైగ్రేన్ల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కీటకాలను తిప్పికొడుతుంది. నోటి దుర్వాసన, పంటి నొప్పులను కూడా ఇది తగ్గిస్తుంది. చర్మ సంరక్షణకు పుదీనా నూనెను ఎన్నో విధాలుగా ఉపయోగిస్తారు. ఈ నూనె మన ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుంది.

**తలనొప్పి, మైగ్రేన్:** ఈ నూనె చర్మంపై శీతలీకరణ ప్రభావాన్ని చూపిస్తుంది. అలాగే కండరాలలో ఉద్రిక్తతను తగ్గించడానికి సహాయపడుతుంది. తలనొప్పికి పుదీనా నూనెను ఉపయోగించడానికి.. బాదం లేదా కొబ్బరి నూనె వంటినూనెతో కలిపి నుదిటికి, మెడకు అప్లై చేసి మసాజ్ చేయండి. ఇది నొప్పిని తగ్గిస్తుంది. అలాగే విశ్రాంతిని కలిగిస్తుంది.

**శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** ఈ నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, డీకొంగెస్టెంట్ లక్షణాలు ఉంటాయి. ఇది సైనస్లను క్లియర్ చేయడానికి, శ్వాసకోశ వ్యవస్థలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యానికి పుదీనా నూనెను ఉపయోగించడానికి.. ఒక గిన్నె వేడి నీటిలో కొన్ని చుక్కల పుదీనా నూనెను వేసి ఆవిరిని పీల్చండి.

**కండరాల సడలింపు:** పుదీనా నూనె శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది గొంతు కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. అలాగే తక్షణ విశ్రాంతిని అందిస్తుంది. దీనిని ఉపయోగించడానికి.. కొన్ని చుక్కల పుదీనా నూనెను క్యారియర్ ఆయిల్ తో కలపండి. ప్రభావిత ప్రాంతానికి అప్లై చేసి మసాజ్ చేయండి. ఇది కండరాల ఉద్రిక్తతను తగ్గించడానికి, విశ్రాంతిని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది.

**కీటకాలను తరిమికొడుతుంది:** ఈ ఎసెన్షియల్ ఆయిల్ బలమైన పుదీనా వాసనను కలిగి ఉంటుంది. ఇది దోమలు, చీమలు వంటి కీటకాలను ఇంట్లోకి రాకుండా చేస్తుంది. కీటకాలను తరిమికొట్టడానికి ఈ నూనెను ఉపయోగించడానికి.. దీనిని నీటితో కలపండి. మీ ఇంటి చుట్టూ లేదా మీ చర్మంపై స్ప్రే చేయండి. కాటన్ బాల్స్ కు కొన్ని చుక్కల పుదీనా నూనెను వేసి కీటకాలు ఎక్కువగా ఉండే కిటికీలు లేదా తలుపుల పెట్టండి.

**పుదీనా నూనెను ఉపయోగించడం సురక్షితమేనా?:** దీనిని సరిగ్గా ఉపయోగించడం సురక్షితమే. అయినప్పటికీ దీనిని వాడకానికి ముందు పలుచగా చేయాలి. దీనిని అధిక సాంద్రతలో ఉపయోగించకూడదు లేదా చర్మానికి నేరుగా పెట్టకూడదు. కళ్ళ చుట్టూ లేదా గాయం అయిన చర్మంపై ఈ పుదీనా నూనెను అప్లై చేయకూడదు.

**చర్మ సంరక్షణ కోసం పుదీనా నూనెను ఎలా ఉపయోగించాలి?** పుదీనా నూనెను క్యారియర్ ఆయిల్ కు కొన్ని చుక్కలు కలిపి చర్మంపై మసాజ్ చేయొచ్చు. ఇది చర్మపు చికాకు నుంచి ఉపశమనం పొందడానికి, మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఇది చర్మాన్ని అందంగా, ఆరోగ్యవంతంగా ఉంచుతుంది.

# అలసటగా అనిపించినప్పుడు పళ్ల రసాలు తాగండి



చాలా మంది ఉదయం లేవగానే ఒక కప్పు కాఫీ లేదా టీని పక్కాగా తాగుతారు. ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం నిద్రలేచిన వెంటనే టీ, కాఫీలను కాకుండా నీళ్లను తాగడం మంచి అలవాటని.. బ్రేక్ ఫాస్ట్ తర్వాతే టీ లేదా కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మంది ఉదయం ఒక్కపూటే కాదు మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి అంటూ తేడా లేకుండా అలసటగా అనిపించిన ప్రతిసారి తాగుతంటారు. కానీ టీ లేదా కాఫీలను తాగడం వల్ల తాత్కాలికంగా మాత్రమే రిఫ్రెష్ గా ఉంటుంది. ఇది తర్వాత అలసటను మరింత పెంచుతుంది.

ముఖ్యంగా ఎండాకాలంలో వేడి వాతావరణంలో అలసటగా అనిపిస్తే టీ, కాఫీలు తీసుకోకపోవడమే మంచిది. ఇది శరీరాన్ని డీహైడ్రేషన్ బారిన పడేస్తుంది. దీనికి సంబంధిత సమస్యలకు కూడా దారితీస్తుంది. క్రమం తప్పకుండా అలసటను ఎదుర్కొంటుంటే ముందు దానికి కారణాలేంటో తెలుసుకోండి. హెల్త్ చెకప్ లు చేయించుకోండి. మీ శరీరంలో పోషక లోపాలు ఉంటే కూడా తరచుగా అలసిపోతుంటారు. అయితే కొన్ని పానీయాలు మీ అలసటను దూరం చేయడానికి సహాయపడతాయి. ఇవి మీకు త్వరగా శక్తినిస్తాయి.

**పెరుగు, పండ్లు:** పండ్లు, పెరుగును కలిపి తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. పెరుగులో పండ్లను బీట్ చేసి లస్సీగా తీసుకోవడం కూడా మంచిదే. అందులో కొద్దిగా బాదం, డ్రై ఫ్రూట్స్ ను కలపండి. టేస్టీగా ఉంటుంది. ఇది మీకు తక్షణ శక్తిని ఇస్తుంది.

**హెర్బల్ టీలు:** ఇంట్లో తయారుచేసే హెర్బల్ టీలు కూడా ఈ రకమైన అలసట నుంచి ఉపశమనం పొందటానికి సహాయపడతాయి. ఇంట్లో తయారుచేసుకోగలిగే హెర్బల్ టీల జాబితాలో గ్రీన్ టీ, యాలకులతో గ్రీన్ టీ, తేనె కలిపిన గ్రీన్ టీ, అల్లం టీ ఇలా అనేక రకాలుగా ఉన్నాయి.

**దానిమ్మ జ్యూస్:** దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల మీ మూడ్ బాగుంటుంది. ఈ జ్యూస్ మీకు తక్షణ శక్తిని కూడా అందిస్తుంది. దానిమ్మలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. దానిమ్మలో విటమిన్ సి, విటమిన్-కె, విటమిన్-ఇ, మాంగనీస్, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం, జింక్ పుష్కలంగా ఉంటాయి.

**పుచ్చకాయ జ్యూస్:** పుచ్చకాయ జ్యూస్ కూడా మీకు మంచి ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో.. దీనికి చియా విత్తనాలను జోడించి తాగొచ్చు. విటమిన్ -సి, ఐరన్ పుష్కలంగా ఉండే పుచ్చకాయలు శరీరాన్ని చల్లబరిచి శక్తిని పెంచుతాయి.

# తీవ్రమైన ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారా?

మన శరీరంలోని అనేక వ్యాధులకు వాపు, మంట కూడా కారణం. మీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు లేదా మీ శరీరంలో వాపు ఉన్నప్పుడు, మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలా పోరాడాలి. కొందరికి ఏదైనా ఆహారం లేదా ఔషధం తీసుకున్న వెంటనే మంట వస్తుంది. ఇది శరీరానికి హాని కలిగించే ఈ వాపు.

అటువంటి దీర్ఘకాలిక మంటను ఎలా పరిష్కరించాలి? మనకు తరచుగా ఇన్ఫ్లమేటరీ ఇన్ఫెక్షన్లు రావడానికి కారణం మన శరీరంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు తక్కువగా ఉండడమే. కాబట్టి ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ నేచర్‌ని పెంచుకోవడానికి మనం తప్పనిసరిగా యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ ప్లాన్‌ను పాటించాలి. అందుకే మేము కొన్ని ఆహారాలను సిఫార్సు చేస్తున్నాము. ఈ ఆహారాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.

**నివారించవలసిన ఆహారాలు:** వాపు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ఇవి ఉన్నాయి: ప్రాసెస్ చేసిన మాంసాలు, చక్కెర ఆహారాలు మరియు పానీయాలు, వేయించిన తెల్ల రొట్టె, తెల్ల పాస్తా, కూరగాయల నూనె, సోయాబీన్ నూనె, గ్లూటెన్-రకం ఆహారాలు, ప్రాసెస్ చేసిన చిప్స్, ఆయిల్ ఫుడ్స్, అదనపు ఆల్కహాల్ మరియు ఇలాంటి కార్బోహైడ్రేట్ ఆహారాలను నివారించండి.

**శోథ నిరోధక ఆహారం ఎలా పని చేస్తుంది?**



యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మన శరీరంలో యాంటీఆక్సిడెంట్లను పెంచుతుంది మరియు సెల్ డ్యామేజ్‌ను నివారిస్తుంది. ఈ కణాలే వ్యాధి ప్రమాదాన్ని కలిగిస్తాయి. కాబట్టి యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మీకు ఈ విధంగా ప్రయోజనం చేకూరుస్తుంది.

యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ ప్రయోజనాలు దీర్ఘకాలిక మంటను కూడా యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్‌తో నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాసిస్, ఇన్ఫ్లమేషన్, ఆస్తమా, పెద్దప్రేగు శోథ, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు, లూపస్, మెటబాలిక్ సిండ్రోమ్, హషిమోటోస్ వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది.

యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ ఫుడ్స్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ గ్రీన్స్, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్, చెర్రీస్, బ్లాక్ ఎండుద్రాక్ష, బ్రోకలీ, కాలీఫ్లవర్, బీన్స్, చిక్కుళ్ళు, గ్రీన్ టీ, రెడ్ వైన్, అవకాడో, ఆలివ్ ఆయిల్, కొబ్బరి, వాల్నట్, బాదం, పైన్ గింజలు, పిస్తాపప్పులు, పసుపు, బెరడు, ముదురు చాక్లెట్, సాల్మన్, సార్డినెస్ మొదలైనవి.

శాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపు శాకాహారులకు ప్లాస్మా AA ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మొత్తం ఆరోగ్యానికి సంకేతం మరియు తక్కువ మంటతో గుండె జబ్బులను నివారిస్తుంది. మీరు శాఖాహారం తీసుకున్నప్పుడు మంట తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరియు ఈ రకమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నప్పుడు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

# కీరదోసకాయ తింటున్నారా..




ఎండా కాలం వచ్చిందంటే మనం ఎక్కువగా తినాల్సిన వాటిలో కీరదోస ఒక్కటి. కీరదోస వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల శరీరం డిహైడ్రెషన్ కాదు. కీర దోసకాయ తినడంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కీర దోసకాయ అనేక పోషకాలను కలిగి ఉంటాయి. కీర దోస తింటే శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరుగుతుంది.

కీరదోసలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధక సమస్య రాకుండా చేస్తోంది. అలాగే మన శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్లను కూడా బయటకు పంపిస్తుంది. కీర దోసలో విటమిన్ కె విటమిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందించడంలోనూ, ఎముకలు పటుత్వాన్ని కోల్పోకుండా కాపాడటంలోనూ ఉపయోగపడుతుంది. కీరదోసకాయలో లారిసెరిసినాల్, పినోరేసినాల్, సెకోయుసోరిసినాల్, అనే లిగ్నన్లు అండాశయ, గర్భాశయ ప్రోస్టేట్ క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయి.

కీరదోసలో ఉండే విటమిన్లు బ్లడ్ ప్రెజర్‌ను తగ్గించి.. రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తాయి. దీనిలో ఉండే విటమిన్ 'బి'తలనొప్పిని వెంటనే తగ్గించి ప్రశాంతంగా ఉండేలా ఉపయోగపడుతుంది. కీర దోసను జ్యూస్‌గా చేసుకుని తాగడం వల్ల కడుపులో పుండ్లు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో కీరదోసను తీసుకోవడం వల్ల దాహం తక్కువగా ఉంటుంది. కీరదోస ముక్కలుగా చేసి కళ్లపై ఉంచుకోవడం వల్ల కళ్ల మంటలు, ఎరుపులు తగ్గి, కళ్లు కాంతివంతంగా కనిపిస్తాయి.

# బ్లాక్ కాఫీని తాగితే ఇన్ని సమస్యలొస్తాయా?



చాలా మందికి వేడి వేడి కప్పు కాఫీతో రోజును స్టార్ట్ చేస్తారు. ఉదయం ఒక్కసారేనా.. పని చేసేటప్పుడు మందకొడిగా అనిపించినా ఒక కప్పు కాఫీని తాగుతారు. మీటింగ్స్ కు వెళ్లినప్పుడు, ఫ్రెండ్స్ తో బయటకు వెళ్లినప్పుడు అంటూ ప్రతిసందర్భానికి టీ లేదా కాఫీని పక్కాగా తాగుతారు. కాఫీ మన శరీరాన్ని ఉత్తేజంగా చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది. నిద్రమత్తును పోగొడుతుంది. క్యాపుచినో, లాటే లేదా ఫ్రేప్, బ్లాక్ కాఫీ వంటి పానీయాలను ఎక్కువగా తాగుతారు. ప్రపంచంలో ఎక్కువ మంది తాగే ఆహార పానీయాలలో కాఫీ రెండో ప్లేస్ లో ఉంది తెలుసా? పాలు, పంచదార కలిపిన టీ ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది బ్లాక్ కాఫీనే తాగుతుంటారు. నిజానికి బ్లాక్ కాఫీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలా అని దీన్ని ఎక్కువగా తాగితే మాత్రం ఎన్నో సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

బ్లాక్ కాఫీలో కూడా కెఫిన్ కంటెంట్ ఉంటుంది. దీన్ని మోతాదులో తీసుకుంటే శరీరం సానుకూల ప్రభావం పడుతుంది. కానీ ఎక్కువగా తాగితేనే శరీరంలో కెఫిన్ కంటెంట్ ఎక్కువయ్యి ఎన్నో సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల ఎలాంటి సమస్యలు వస్తాయంటే..?

**ఒత్తిడి, ఆందోళనకు దారితీస్తుంది**

బ్లాక్ కాఫీని ఎక్కువగా తాగితే మీ శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడిని కలిగించే హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది ఆందోళన, ఒత్తిడికి దారితీస్తుంది. మీరు ఎక్కువ కెఫిన్ న్ను తీసుకుంటే శరీరం వణుకుతున్నట్టుగా కూడా అనిపిస్తుంది.

**నిద్రసరిగ్గా పట్టదు**

కాఫీని ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ నిద్రదినచర్య దెబ్బతింటుంది. మీరు రాత్రిళ్ల హాయిగా నిద్రపోవాలంటే మాత్రం సాయంత్రం 6 గంటల తర్వాత కాఫీని తాగడం మానుకోండి. కాఫీ మన మైండ్ ను చురుగ్గా మారుస్తుంది. దీంతో మీరు ఏం చేసినా నిద్రపోలేరు.

**ఎసిడిటీ**

బ్లాక్ కాఫీలో కెఫిన్ కంటెంట్ తో పాటుగా యాసిడ్ కూడా పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీన్ని ఎక్కువగా తాగితే ఎసిడిటీ సమస్య వస్తుంది. తిమ్మిరి, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**మీ శరీరం పోషకాలను గ్రహించలేదు**

మీ శరీరంలో కెఫిన్ కంటెంట్ ఎక్కువైతే మీరు తినే రోజువారీ ఆహారం నుంచి ఇనుము, కాల్షియం, జింక్ వంటి ఖనిజాలను గ్రహించడం మీ శరీరానికి కష్టంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఆరోగ్యకరమైన వ్యక్తులు రోజుకు 400 మి.గ్రాకు మించి ఎక్కువగా కెఫిన్ ను తీసుకోకూడదు. అంటే ఇది సుమారుగా 4 కప్పులు (960 మి.లీ) కాఫీకి సమానం. ఇంతకు మించి ఎక్కువ కాఫీని తాగకూడదు.

# రెడ్ రైస్‌తో ఎన్ని లాభాలో



అన్నంలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవే మన శరీరానికి శక్తి వనరులు. అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలలో బియ్యం ప్రధాన ఆహారం. వరి ఉత్పత్తిలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. సుమారు 40 వేల రకాల వరి రకాలు ఉన్నట్టు చెబుతున్నారు. ప్రస్తుతం కొన్ని రకాలను మాత్రమే పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. దీనిని మిల్లింగ్ చేసి పాలిష్ చేస్తారు. వైట్ రైస్ ను ప్రపంచవ్యాప్తంగా చాలా మంది తింటున్నప్పటికీ.. అయితే కొన్ని ప్రత్యేక రకాల వరిని కూడా పండిస్తున్నారు. వీటిలో రంగురంగుల, సుగంధ బియ్యం రకాలు కూడా ఉన్నాయి. తెల్ల బియ్యం రకాల కంటే ఇతర రకాల బియ్యంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ప్రత్యేక రకాల్లో రెడ్ రైస్ ఒకటి. పోషకాలు ఎక్కువగా ఉండే ఈ బియ్యం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

ఎర్ర బియ్యం పొట్టు పొరలో ఆంథోసైనిన్ వర్ణద్రవ్యాలు పేరుకుపోవడం వల్ల బియ్యం సాధారణంగా ఎరుపు రంగులోకి మారుతాయి. వీటిలో ఫైటోకెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో ఉండే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడానికి సహాయపడతాయి.

**విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి:** రెడ్ రైస్ లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాదు దీనిలో విటమిన్లు, మినరల్స్, పాలీఫెనాల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిలో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, జింక్ పుష్కలంగా ఉంటాయి. దీనివల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయంటే?

**మహిళల లైంగిక ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది:** ఆయుర్వేదంలో ఎర్ర బియ్యం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. దక్షిణాసియా దేశాలలో బాలికలకు యుక్తవయస్సు వచ్చిన తర్వాత ఖచ్చితంగా ఎర్ర బియ్యాన్ని తినిపిస్తారు. దీనిలో ఉండే ఐరన్, ఎసెన్షియల్ ప్రొటీన్ రక్తహీనత నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది జనేంద్రియాలను బలోపేతం చేస్తుంది. పీరియడ్స్ తిమ్మిరి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరిస్తుంది:** రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతే కళ్లు, కాలేయం, మూత్రపిండాలు, గుండెకు సంబంధించిన అన్ని ప్రధాన అవయవాల పనితీరు దెబ్బతింటుంది. ఎర్ర బియ్యంలో గ్లైసెమిక్ ఇండెక్స్ 55 గా ఉంటుంది. మధుమేహులు దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కడుపును కూడా ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది.

**ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది:** జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రకారం.. దీనిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. రెడ్ రైస్ ను రోజూ తినడం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది శ్వాస విధానాలను మెరుగుపరచడమే కాకుండా, శరీరంలోని ప్రతి కణంలో ఆక్సిజన్ వినియోగాన్ని, ప్రసరణను మెరుగుపరుస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది:** దీనిలో కాల్షియం, మెగ్నీషియంలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్, బోలు ఎముకల వ్యాధి, వివిధ ఎముక సంబంధిత రుగ్మతలను నివారించడానికి సహాయపడతాయి.

**తేలికగా జీర్ణం అవుతాయి:** ఎర్ర బియ్యంలో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను తొలగించడానికి సహాయపడతాయి. ఫైబర్ ప్రేగు కదలికకు సహాయపడుతుంది. ఇది విరేచనాలను కూడా తగ్గిస్తుంది.

**బరువు తగ్గడానికి:** రెడ్ రైస్ ను తక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది. దీనివల్ల మీరు ఆరోగ్యంగా బరువు తగ్గుతారు. ఈ బియ్యంలో కొవ్వు మొత్తమే ఉండదు. కాబట్టి దీన్ని లంచ్ లేదా డిన్నర్ లో కూడా తినొచ్చు. ఇతర రకాల బియ్యం మాదిరిగా కాకుండా దీనిలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉండవు.

**గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది:** జర్నల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ లో ప్రచురితమైన ఒక పరిశోధన కథనం ప్రకారం.. తెల్ల బియ్యానికి బదులు ఎర్ర బియ్యాన్ని తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బియ్యంలో తృణధాన్యాలు ఉండటం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# సమర్థవంతంగా ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేయాలని , లెక్కింపు పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున కౌంటింగ్ సిబ్బందికి కి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మాన్యువల్ ను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకొని విధులను విజయవంతంగా నిర్వహించాలన్నారు. శుక్రవారం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం లో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించిన విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు , విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది తో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ అనేది అన్నిటికంటే చాలా ముఖ్యమైన భాద్యత అని అధికారులకు తెలిపారు. ఎన్నికలలో పోలింగ్, బ్యాలట్ బాక్సులు స్ట్రాంగ్ రూంలకు చేర్చుట, లెక్కింపు ముఖ్య భాగాలని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. వైలెట్ స్కెచ్ పెన్ ఉపయోగించి వేసిన ఓట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని అన్నారు.

ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపులో ఎలెక్టోరల్ రోల్, బ్యాలెట్ పేపర్ , బ్యాలెట్ బాక్స్ అనేవి చాలా ముఖ్యమైనవి అని అన్నారు . బ్యాలెట్ బాక్స్ ను తెరిచే ముందు సంబంధిత ఏజెంట్లకు చూపించాలని అన్నారు. బ్యాలట్ బాక్స్ యదార్థత గమనించాలని తెలిపారు. లెక్కింపు కు సంబంధించి పలు విషయాలు వివరించారు.

ఈ సందర్భంగా విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్న కారణంగా లెక్కింపు కు 28 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లో బిఎల్వోలు ముందుగా స్థానిక సచివాలయం తో సమన్వయం చేసుకుని ప్రతి పోలింగ్ స్టేషన్లో కనీస సౌకర్యాలు ఉండేటట్లు చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలన్నారు.

ఈ సందర్భంగా విశాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ కౌంటింగ్ సమయంలో ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా పని చేయాలని, బ్యాలట్ బాక్సులు పై ఎటువంటి ట్యాంపరింగ్ కనిపించిన వెంటనే ఎన్నికల అధికారికి తెలియజేయాలని అన్నారు.

లెక్కింపు ప్రక్రియలో బ్యాలెట్ పేపర్ల లెక్కింపు, బ్యాలెట్ బాక్స్ సీల్ చెక్ చేయడం, పరిశీలన, చెల్లుబాటు ఓట్ల లెక్కింపు, ఎలిమినేషన్, డిక్లరేషన్ మొదలగు ఆరు దశలు ఉంటాయని పేర్కొన్నారు. కౌంటింగ్ కి సంబంధించి పూర్తి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.

అనంతరం కౌంటింగ్ సంబంధించి మాకు కౌంటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మన్యం జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి జె వెంకటరావు మాట్లాడుతూ లెక్కింపు సమయంలో ప్రతి రౌండ్ అనంతరం అభ్యర్థులు , ఏజెంట్స్ యొక్క సంతకం తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి ఒక్కరు బ్యాలట్ బాక్స్ తెరవటం తప్పక తెలుసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి బ్యాలట్ పేపర్ లో ఒకటి అంకె తప్పక ఉండాలని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో విశాఖపట్నం , అనకాపల్లి ,అల్లూరి సీతారామరాజు , విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల కౌంటింగ్ సిబ్బంది , ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలవగలరా?

నేను మీ నూకల సూర్య ప్రకాష్ , ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిని.

నేను ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించవలసిన అతి ముఖ్యమైన విషయం గురించి మీతో నా ఆలోచనలను పంచుకోవాలనుకుంటున్నాను.

సాధారణ ఎన్నికల్లో అభ్యర్థి గెలవడానికి పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే ఒక్క ఓటు ఎక్కువ వస్తే విజేతగా ప్రకటిస్తారు.

కానీ! ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపొందాలంటే అందరికంటే ఎక్కువ ఓట్లు వచ్చినప్పటికీ గెలుపును ప్రకటించడానికి వీలుపడదు. ఒక అభ్యర్థి ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలంటే పోలైన ఓట్లలో 50%ం1 ఓటు (యాభై శాతం ప్లస్ ఒక ఓటు) వస్తేనే విజేతగా ప్రకటించడం జరుగుతుంది.

ప్రస్తుతం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ మార్చి 13న జరగనుంది. ఇందులో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన బీజేపీ, వైఎస్సార్‌సీపీ తెలుగుదేశం, కమ్యూనిస్టులు నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. దీనికి తోడు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ , బిఎస్‌పి అభ్యర్థులు కూడా స్వతంత్రులుగా పోటీలో ఉన్నారు. వీరికి తోడు స్వతంత్ర అభ్యర్థులు కూడా 30 మంది పైనే ఉన్నారు. మొత్తంగా ఈసారి ఎన్నికల్లో 37 మంది పోటీ చేస్తున్నారు.

అంటే పార్టీల యొక్క ఓటు బ్యాంక్ ఆధారంగా వారికి వచ్చే ఓట్లను పరిగణలోకి తీసుకుంటే ఏ ఒక్క అభ్యర్థికి 50 శాతం ఓట్లు వచ్చే అవకాశమే ఉండదు. దీనికి తోడు అధికంగా ఉన్న స్వతంత్ర అభ్యర్థులు కూడా వారి వారి స్థాయిలను బట్టి ఓట్లను చీల్చడం జరుగుతుంది. కాబట్టి ఏ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత(1) ఓటు తో గెలిచే అవకాశమే ఉండదు.

ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రాధాన్యత ఓటింగ్ విధానంలో జరుగుతుంది. అంటే ఒక ఓటరు తన యొక్క ఓటును ఎక్కువ మందికి ప్రాధాన్యత క్రమంలో వేయడం ద్వారా వినియోగించుకోవాలి. కొందరు అభ్యర్థులు ప్రచారం చేస్తున్నట్లు ఒకటి మాత్రమే వేసి ఊరుకుంటే ఏ అభ్యర్థి గెలుపొందే అవకాసం లేదు. గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థులలో కనీసం కొందరికైనా ప్రాధాన్యతనిచ్చి ప్రాధాన్యతా క్రమంలో 1,2,3,4.... ప్రాధాన్యత ఓట్లు వేసినట్లయితేనే రెండు మూడు నాలుగు ప్రాధాన్యత ఓట్ల ద్వారా అభ్యర్థి ఎంపిక జరిగే అవకాశం ఉంది.

మనం ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి అదేమిటంటే ఒక పార్టీ వ్యక్తికి మొదటి ప్రాధాన్యత వేసిన వ్యక్తి ఇంకో పార్టీకి రెండో ప్రాధాన్యత ఇచ్చే అవకాశం లేదు. ఎందుకు చేతనంటే సిద్ధాంతాల ఆధారంగా వారి వారి పార్టీలకు ఓటు వేయడం జరుగుతుంది. వ్యతిరేక సిద్ధాంతాల పార్టీ అభ్యర్థులకు రెండు లేక మూడు ప్రాధాన్యత ఇవ్వడం జరగని పని అటువంటి పరిస్థితుల్లో స్వతంత్ర అభ్యర్థులలో ఎవరికి ప్రాధాన్యత ఇస్తే మంచిదనే విషయాన్ని విజ్ఞులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అటువంటి సందర్భంలో పార్టీల అభ్యర్థులు కాక స్వతంత్ర అభ్యర్థులకే విజయం చేకూరే అవకాశం ఉంది.

వైఎస్సార్‌సీపీకి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారు టీడీపీ కానీ బీజేపీ కి కానీ కమ్యూనిస్టులకు కానీ ఓటు వేయలేరు. అదేవిధంగా తెలుగుదేశానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చినవారు బీజేపీ కి కానీ వైఎస్సార్‌సీపీ కానీ కమ్యూనిస్టులకు కాని రెండో ప్రాధాన్యత ఇవ్వలేరు. కాబట్టి పట్టబద్రులు విజ్ఞతతో తమ యొక్క మొదటి రెండు ప్రాధాన్యతలు స్వతంత్ర అభ్యర్థులకు ఇచ్చి సరైనటువంటి అభ్యర్థిని ఎన్నుకోవాలి.

అదేవిధంగా పార్టీల తరపున అభ్యర్థిగా బరిలోకి దిగిన అభ్యర్థి గెలుపొందినట్లయితే పార్టీల యొక్క సిద్ధాంతాలకు, కార్యక్రమాలకు, క్రమశిక్షణకు తల వంచి ఆ పార్టీలు తీసుకునే నిర్ణయాలకు కట్టుబడవలసి ఉంటుంది. అంతే తప్ప వాటిని వ్యతిరేకించి సరైనటువంటి చట్టాలు, నిర్ణయాలు తీసుకుందుకు కావలసిన సూచనలు చేయడానికి గాని ప్రజలతో కలిసి ప్రజల సమస్యలపై పోరాడటానికి కానీ ఏ విధమైన అవకాశం ఉండదు.

అదే విధంగా అధికారంలో ఉన్న పార్టీ సరైన నిర్ణయం తీసుకున్నప్పటికీ రాజకీయ కారణాలతో నిర్ద్వందంగా వ్యతిరేకించవలసి వస్తుంది. అంతే తప్ప ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల యొక్క అవసరాలకు, అభివృద్ధికి రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన విధంగా తమ యొక్క వాణిని వినిపించ గలిగే అవకాశం పార్టీల టికెట్లతో గెలిచిన ఎమ్మెల్సీలకు ఉండదు.

శాసనమండలి అంటే పెద్దల సభ. అసెంబ్లీ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలించి మేధావులుగా, వాటిలో మార్పులు, చేర్పులకు సూచనలు చేయటానికి కావలసిన అనుభవజ్ఞులు ఎమ్మెల్సీలుగా ఉన్నప్పుడే ఆ పెద్దల సభ యొక్క ప్రత్యేకత.

కావున శాసనమండలి కి ఎన్నికయ్యే వ్యక్తులు పార్టీలకతీతంగా సమాజ హితం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల ఆకాంక్షల కోసం పనిచేసేటటువంటి వారు ఉండాలి. అది స్వతంత్ర అభ్యర్థులు శాసనమండలికి వెళ్ళినప్పుడు మాత్రమే సాధ్యపడుతుంది. ప్రభుత్వ నిర్ణయాల్లో మంచి విషయాలను సమర్థిస్తూ ప్రజలకు రాష్ట్రానికి నష్టాన్ని చేకూర్చే అంశాలను ఎండగడుతూ ప్రజలతో కలిసి ఉద్యమాలు చేయగలిగేటటువంటి అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకుంటేనే ఆ పదవికి సరైనటువంటి న్యాయం జరుగుతుంది, రాష్ట్రానికి మంచి జరుగుతుంది, ప్రజలకు ఉపయోగపడుతుంది.

అంతే తప్పా! రాజకీయ పంచన చేరి, వారి అడుగులకు మడుగులు వత్తే వ్యక్తులు ఎమ్మెల్సీలుగా శాసనమండలికి వెళితే ఏ విధమైన ఉపయోగం లేకపోగా ఆ పదవికే కళంకం వస్తుంది.

కాబట్టి విజ్ఞులైన పట్టభద్రులు తమ యొక్క ఓటును ప్రాధాన్యత క్రమంలో అభ్యర్థుల యొక్క గుణగణాలు, సామర్థ్యాలను బట్టి తమ యొక్క ఓటును వినియోగించుకుంటారని మనసారా కోరుకుంటున్నాను.

ఒకవేళ పట్టభద్రులలో ఏ పార్టీకి చెందిన వారైనా సరే ఉంటే ఆ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్లయితే రెండో ప్రాధాన్యత తప్పకుండా ఇంకో పార్టీకి ఇవ్వలేరు కాబట్టి స్వతంత్ర అభ్యర్థులలో మంచివారికి ఓటు వేసి మీయొక్క ప్రాధాన్యత ఓటును వినియోగించుకుంటారని కోరుకుంటున్నాను.

ఈ క్రమంలో నా అభ్యర్థిత్వాన్ని కూడా పరిశీలించి మీకు నాపై నమ్మకం ఉంటే మొదటి(1) ప్రాధాన్యత ఇవ్వండి. అది కుదరని పక్షంలో కనీసం రెండవ(2) ప్రాధాన్యతనైనా ఇచ్చి నాకు అవకాశాన్ని ఇస్తారని, ఆశీర్వదిస్తారని నా ద్వారా శాసనమండలిలో మీయొక్క గళాన్ని వినిపిస్తారని కోరుకుంటూ మరి సెలవు.

# నగర అభివృద్ధికి, సుందరీకరణకు సహకరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో జి-20 సదస్సు సంబంధించిన అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులు జివిఎంసి యంత్రాంగం నిత్య కృషితో నిరంతరం విధులు నిర్వహించడం జరుగుతుందని, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా నగర సుందరీకరణను అపరిశుభ్ర పరచకుండా విశాఖ నగర కీర్తిని జి-20 సదస్సుకు విచ్చేయుచున్న ప్రతినిధులకు చాటి చెప్పేటట్లు వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రజలు విశాఖ నగర అభివృద్ధి కి సహకరించాలని జివిఎంసి కమిషనర్ విజ్ఞప్తి చేసారు. ఈ సుందరీకరణ పనులలో భాగంగా నగరంలో గల గోడలపై అందమైన చిత్రాలను చిత్రీకరించడం జరుగుచున్నాయని, పలుచోట్ల విద్యుత్ అలంకరణ పనులు చేపట్టడం జరుగుతున్నందున వాటిని మరింత పరిశుభ్రంగా ఉంచుతూ సహకరించాలన్నారు. ముఖ్యంగా సుందరీకరించిన గోడలపై, వ్యాపార, వాణిజ్య సముదాయాల వారు, పలు వేడుకలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారు సంబంధిత వాల్ పోస్టర్లు గాని, కరపత్రాలను గాని ఆయా గోడలపై అతికించరాదన్నారు. నగరంలో పలు నెట్ వర్కులకు సంబంధించి వైర్లను స్తంభాల పైన, గోడలపై వేలాడేటట్లు చేయరాదని ఆయా సంస్థల వారికి కమిషనర్ సూచించారు. నగరంలో గల పశువుల పెంపకం దారులు ఆవులను, గేదెలను, మేకలను రోడ్లపై, వీధులలో విడిచిపెడుతున్నందున బీచ్ ప్రాంతాలలో, రోడ్ల విభాగినులలో జివిఎంసి సుందరీకరిస్తున్న మొక్కలను తిని వాటిని అపరిశుభ్ర పరచడమే కాకుండా జివిఎంసి కి ఆర్థిక నష్టం కలిగిస్తుందన్నారు. నగరంలో గల వ్యాపార సంస్థలు రెండు డస్ట్ బిన్లను ఏర్పాటుచేసుకొని ఆయా వ్యర్థాలను జివిఎంసి వాహనానికి రోజూ అందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. నగర సుందరీకరణ నగర ప్రజల బాధ్యతగా భావించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేసారు.






**This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll**

**Format C-1**

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public Interest Foundations & ORS. Vs. Union of India & Anr.)

Name and address of Candidate: GURUVULU KOLA, D.No.20-41/2/2, Relli Veedhi, Jabbari thota, paindora peta, Visakhapatanm-530001

Name of Political Party: Yuvajana Sramika Rythu Congress Party,
(Independent candidates should write "Independent" here)

Name of Election: Member of Legislative Council From Member of Legislative Assembly Constituency.

*Name of Constituency: Member of Legislative Council From Member of Legislative Assembly Constituency

I GURUVULU KOLA (Name of Candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

| **(A) Pending Criminal Cases** | | | | |
|---|---|---|---|---|
| Sl.No | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
| 1 | Railway Court | CC.No.292/2022 | -Pending- | 174/(a) of Railway Act |
| | VI MMC | -NA- | -NA- | -NA- |
| | Visakhapatnam | -NA- | -NA- | -NA- |
| **(B) Details about cases of conviction for criminal offences** | | | | |
| S.No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | | **Maximum Punishment Imposed** |

*In the case of election to Council of States or election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

**KOLA GURUVULU**

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488